
1950 కి ముందుగా మీరు జన్మించినట్లైతే ఈ ప్రకటన పూర్తిగా చదవండి.



10కి 9 మంది ప్రజలకి 30 ఏళ్ళకి పైబడ్డ వారికి జుట్టు వూడటం సంభవిస్తుంది...మరి ఇది వారికి తెలియదు!

ఆ 9 మందిలో మీరు ఒక్కరైతే ప్యూర్ సిల్విక్రిన్ వాడటం నేడే ప్రారంభించండి.

మీ దువ్వెనతో మీ జుట్టును గట్టిగా దువ్వండి. మీ దువ్వెన మీదకి వెంట్రుకలు వచ్చినట్టయితే అనవాలు మీ జుట్టు వూడిపోతుందన్నమాట. మీరు వెంటనే—అంటే యిప్పుడే చర్య తీసుకోవాలి. లేకపోతే మీ జుట్టు పల్చనైపోయినట్టు మీకు అద్దంలో స్పష్టంగా కన్పించటం ప్రారంభిస్తుంది. ముఖ్యమైన ఎమినో ఏసిడ్‌లు జుట్టుకి సహజమైన ఆహారం. అవి కొరతైతే, జుట్టుపల్చబడిపోయి ఆరోగ్యం కోల్పోతుంది. వాటి కొరతని తొలగించక పోయినట్టయితే జుట్టు వూడిపోతూనే వుంటుంది. అందుచేత మీరు ప్యూర్ సిల్విక్రిన్ వాడటాన్ని ఈరోజే ప్రారంభించటం అవసరం.



ప్యూర్ సిల్విక్రిన్‌లో ఏమిటి వుంటాయంటే :

① పెద్దది చేసిన ఒక ప్యూర్ సిల్విక్రిన్ చుక్క సహజ జుట్టు అవసరాలని తీర్చేందుకు దేహం సమకూర్చే 17 ఎమినో ఏసిడ్‌ల అపూర్వ సమ్మేళనమే ప్యూర్ సిల్విక్రిన్.

ప్యూర్ సిల్విక్రిన్ ఎలా పని చేస్తుందంటే

② లోపలకు చొచ్చుకు వెళ్ళే చర్య.
ప్యూర్ సిల్విక్రిన్ వెంట్రుకల మొదళ్లలోవరకు వెళ్ళేదాక దాన్ని తలమీద చర్మ భాగంలో యింకేట్టు బాగా మర్దనం చెయ్యండి. శాస్త్ర పరిశోధనలతో రూపొందించి ప్యూర్ సిల్విక్రిన్‌లో ఇమిడ్చిన ప్రక్రియ పద్ధతి యిప్పుడు పని చెయ్యటం ప్రారంభిస్తుంది : మళ్ళీ జుట్టు పెరుగుదల కొనసాగేట్టు దోహదం చేస్తుంది. మీ జుట్టు మళ్లీ యథా ప్రకారం ఆరోగ్యంగా పెరిగే వరకూ మీరు-ప్యూర్ సిల్విక్రిన్‌ని రోజుకి రెండుసార్లు చొప్పున ప్రతి రోజూ వాడండి.

ప్యూర్ సిల్విక్రిన్

ఇప్పుడు కొత్త పేక్‌లో వస్తోంది.



OBM/5005/Tel


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 25-12-'81
దుర్మతినామ సం. మార్గశిర బ. చతుర్దశి
సంపుటము 75 : సంచిక 16
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధినగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి జి. రాజ్యలక్ష్మి
(ఫోటో : ఎస్. ఆర్. వసంతకృష్ణ)

కేవలం 1000 రూపాయల పెట్టుబడితో మీ కుమారుడు పట్టభద్రుడు కాగలడు.



కేవలం 5000 రూపాయలతో మీ కుమార్తెకు ఘనంగా పెళ్ళి చేయగలరు.



కేవలం 10000 రూపాయలతో ఉద్యోగ విరమణ అనంతరం మీ జీవితాన్ని హాయిగా గడపగలరు.



అందుకోసం సౌత్ ఇండియన్ బ్యాంకు కల్పకనిధి పథకం క్రింద డిపాజిట్ చేయండి.

ఇది మీకు నమ్మశక్యం కాకపోవచ్చు. కాని ఇది అక్షరాలా నిజం. మీరు సౌత్ ఇండియన్ బ్యాంకు కల్పకనిధి పథకం క్రింద డిపాజిట్ చేసిన రు. 1000/-లు రు. 5000/- లేక రు. 10,000 కి పెరుగుతాయి. ఈ విధంగా పదేళ్ళలో మీ డబ్బు ఇబ్బడికి ముబ్బడిగా పెరుగుతుంది. వడ్డీకి వడ్డీ పెరుగుతుంది.

కనుక, సౌత్ ఇండియన్ బ్యాంకు కల్పకనిధి పథకం క్రింద పెట్టుబడి పెట్టండి. భవిష్యత్తు గురించి యోచన చేసేవారికి ఇది చక్కని పథకం. తమకు, తమ కుటుంబాలకు సుఖ జీవనం కావాలనుకొనేవారికి ఇది మంచి పథకం. మీకు అవసరమైనంత మేరకు, సాధ్యమైనంత కాలం దాచుకొనటానికి తోడ్పడే పథకం ఇది. నూరు రూపాయలు లేక అలాంటి మార్లు ఎన్నయినా 12 నెలలు మొదలు 120 నెలలదాకా డిపాజిట్ చేసుకొంటూ పోవచ్చు. మీ సమీపంలో ఉన్న సౌత్ ఇండియన్ బ్యాంకు బ్రాంచికి వెళ్ళండి; మీ భవిష్యత్తుకు భద్రత చేకూర్చుకొనండి


ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లి.


రిజిష్టర్డ్ ఆఫీసు : తిరుచూరు, కేరళ


మీరెక్కడున్నా, మీకు తోడ్పడటానికి పెరుగుతున్న బ్యాంకు.

SIB/7/81/ TEL

లోకంపోకడ ✱ డేరిమెన్







ఉత్తరాలు

ముఖచిత్రం

తెలుగు పత్రికా లోకంలో గౌరవంగా తిప్పి దిద్దుకునే పత్రిక, విశాలాంధ్రలో రమణీయంగా, రాజకీయ వ్యంగ్య చిత్రాలతో, మనస్సును ఆకర్షించుకొని ఆహ్లాదపరచే రంగుల చిత్రాలతో ముద్రింపబడే ఏకైక వారపత్రిక 'ఆంధ్రసచిత్రవారపత్రిక.'

దీని ముఖచిత్రం తెలుగు పత్రికా లోకంలో వో ఎసెట్ !

తేది 27_11-81 చిరంజీవి, మాధవిల ముఖచిత్రం కలర్ ప్రాసెసింగ్ చాలా చక్కగా ఉంది.

డా. సిహెచ్. గణేశ్వరరావు (టిట్లాఘడ్, ఒరిస్సా)

సినిమా

27—11—1981 వ తేదీ పత్రిక ముఖ చిత్రం చిరంజీవి,మాధవి ఎంతో ఆకర్షణీయముగా వుంది.వాక్చిత్రాల స్వర్ణోత్సవం శీర్షికలో జి. వి. జి.గారు 1909 నుండి 1937 వరకు తెలుగు చలన చిత్ర చరిత్రలో ధ్రువతారలు గురించి తెలిపినందుకు వారికి మా అభినందనలు.

పెద్దిరెడ్డి శశిధర్ (మచిలీపట్నం)

* * *

27—11 _81 ఆంధ్ర సచిత్రవారపత్రికలో వాక్చిత్రాల' స్వర్ణోత్సవం సందర్భంగా తెలుగు చలన చిత్ర చరిత్రలో ధ్రువతారలు ! వ్యాసం ఎంతో ప్రశంసనీయంగా ఉంది.

మట్ట పద్మావతి, మట్ట సాంబగణేష్, పర్వత వరలక్ష్మి (సంపర)

బొమ్మల మహాభారతం

27—11—81 వ తేదీన వెలువడిన చిరంజీవి, మాధవిల ముఖచిత్రం చాలా బాగుంది. బొమ్మల భారతం పత్రిక వచ్చిన వెంటనే చూడాలనిపిస్తుంది.

డి. కృష్ణమూర్తి (కర్నూలు)

కథలు

27—11—81 నాటి చిరంజీవి. మాధవి ముఖచిత్రంతో వెలువడిన సంచిక ఎంతోబాగుంది. కథలు అన్నీ బాగున్నాయి.

జి. భారతి (బరంపురం)

* * *

చిరంజీవి, మాధవిల ముఖ చిత్రంతో 27—11—81 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. మంచి మొగుడు, చివరి పాటం కథలు చాలా బాగున్నాయి.

ఎమ్. భారతి (ఖరగ్‌పూర్) ●

ఎన్. టి. ఆర్. గుడి !

రాజమండ్రికి 87 మైళ్ళ దూరంలో వున్న నిడుమూరు అనే గ్రామంలో సినిమా నటుడు శ్రీ యన్టీ రామారావుకు కోవెలవున్నదట. కృష్ణుని వేషంలో వున్న ఆయన మూర్తికి అగుళ్ళూ నిత్యం ధూప దీప నైవేద్యాలు జరుగుతాయట. మొన్న మే 28 వ తేదీన ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆ కోవెలకు సుమారు లక్ష మంది యన్టీఆర్ భక్తులు వెళ్ళి, దర్శించుకున్నారట. ఆయన మూర్తిని అక్కడి పూజారి — నానాటికి కోవెలకు రద్దీ ఎక్కువవుతోందని, వైయ్యేడు మే 28వ తేదికి రామారావుకు అరవై యేళ్ళునిండే సందర్భంలో ఆ కోవెలకు సుమారు ఐదు లక్షల భక్తులయినా వస్తారని వూహిస్తున్నానని అన్నారట!

కొత్త రకం దోపిడీ !

బీహారుకు చెందిన దర్భంగ అనే వూరిలో వో డాక్టరు గారి ఆసుపత్రికి బంది పోటు దొంగలు పేషెంటు వేషాలతో వెళ్ళి, డాక్టరుగారిని బంధించి, పక్కగదిలో పడేసి, వారిలో ఒకతను డాక్టరు సీటులో కూర్చుని,ఒక్కొక్క పేషంటును పిలిచి వారి నగలూ నట్రా, డబ్బూ దస్కం కత్తి,పిస్టలు చూపించి వసూలు చేశారట.ఇలాగ వారు చకచక లక్ష రూపాయల కిమ్మతుచేసే,నగా,నట్రా, నగదూ దోచుకు పోయారట.

కలియుగ భీముడు !

బెల్జియానికి చెందిన జాన్ మాసిస్ అనే కలియుగ భీముడు 1978లో 1264 టన్నుల బరువున్న రైలు బండికి కట్టిన గొలుసులను తన పంటితో కరిచి పట్టుకుని ఆ రైలు గమనాన్ని ఆపివేశాడట.అప్పుడతనికి 38ఏళ్ళట.ఇప్పుడు అతనే మళ్ళీ 1363 టన్నుల బరువు గల రైలును అదే



విధంగా ఆపి, తన రికార్డును తానే బద్దలు చేసి పారేశాట్ట.ఇప్పుడతని వయస్సు 41 సంవత్సరాలట. బరువు 105 కిలోలట !

పాలసీసాలో ఎలుక పిల్ల !

కలకత్తా సదరన్ ఎవెన్యూకు చెందిన హోంబంటా యిన తెలవారు జామున పరుగెట్టి కష్టపడ తెల బూతు నుంచి పాలసీసా తెచ్చుకుంటె అందులో వచ్చిన ఎలుక పిల్లవున్నదట. ఆది ఫిర్యాదు గాతీసుకు పోయి బూతులో చెప్తే, ఆ సీసాయిచ్చి, మరోటి తీసుకో అన్నారట అక్కడి బూత్‌వారు.దాంతో అతనికి తిక్కరేగి పాలకమిషనరు గారికి యీ విషయం ఫిర్యాదు చేస్తే సీసా యిచ్చి,రసీదు తీసుకొనవలెనని కోరడమయినదని వుత్తరం వచ్చిందట.ఈ పాల బూత్ వివేకానంద పార్కు ప్రాంతంలోవున్నదట.ఇంతకూ ఇంత దారుణమయిన విషయంలో చివరికి కమీషనరు గారు కూడా ఆశ్చర్యంగానీ, విచారంగాని కన బర్చలేదట.ఇంకానయం పాల డబ్బులేగాక, ఆ ఎలుక ఖరీదు కూడా యివ్వమనడుగలేదు!

పత్రికాధిపతి హత్య !

92ఏళ్ళ లాల్ జగత్ నారాయణ అనే ఆయన్ను ఎవరో ఆగంతకులు లూధియానా సమీపంలో కాల్చి చంపేశారు. ఆయన జలంధరు నుంచి ప్రచురింపబడే హింద్ సమాచార్ గ్రూపు పత్రికలకు అధిపతి,సంపాదకుడూనట.ఆయనను అంత అమానుషంగా చంపిందెవరని పోలీసు విచారిస్తోందట.

రచ్చకెక్కిన రహస్య ప్రేమాయణం !

నామక్కల్‌కు చెందిన సేందమంగలంలో 45 ఏళ్ళ కాళి గవుండరుకు, అదే వూరుకు చెందిన 40 ఏళ్ళ వీరమ్మకు ప్రేమాయణం వున్నదట. కాళిగవుండరి రహస్య సంబంధాన్ని బహిరంగ పరచేలా ఎప్పుడు పడితే అప్పుడు ఆ విధవరాలును కలుసుకోడానికి రానారంభించేసరికి ఆమె తన కొడుకు సహాయంతో అతన్నిచంపి, పూరవ తలున్న పాడు పడిన నూతిలో పారేశారట.

లేని శాఖకి లక్షా ఎనభై వేల ఖర్చు !

హాతిధకు చెందిన మొక మెహా అనే వూరిలో ఒక సంవత్సరం క్రితం వ్యవసాయ సంబంధ పరిశోధనశాఖ అనేవో ప్రభుత్వశాఖ ఏర్పడిందట. అందులో ఇద్దరు అసిస్టెంటు ఇంజనీరులు, ఇద్దరు జూనియర్ ఇంజనీరులు, మిగతా సిబ్బందీవో ఇరవై య్యేయిదు మంది వున్నారట.వీరికి నెలకుపదిహేను వేలు చొప్పున గత సంవత్సరం నుంచి ఖర్చు వస్తోందట.ఇంతకూతమాషా ఏమిటంటే ఆవూరు మొకమెహా వెళ్ళిచూస్తే అసలక్కడలాటి ప్రభుత్వ సంస్థ లేనేలేదట. ఈవూరు మనదేశంలోనిదే!.

విలేఖరిని చంపుతామని బెదిరించిన పార్టీ !


జమ్ము—కాశ్మీర్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ నవంబరు పదో తేదిన శ్రీనగర్ ఇండియన్ ఎక్స్ప్రెస్ విలేఖరి పాండేను చంపేసి, ఆ పత్రికా భవనానికి డైనమైట్ పెట్టి పేల్చేస్తామని బెదరించిందట.

దారుణ హత్య !

వేంపట్టి దాశం అనే వూరుకుచెందిన చిన్నప్పం పాళయం అనే గ్రామంలో అప్పుళగన్ అనే 23 ఏళ్ల అతను అతని బంధువుతో కోర్టు పనిమీద బయట వూరుకు బస్సులోమొన్న 23 వ తేదీన వెళ్తుంటే అతని విరోధి శంగోడ గవుండరనే ఆయన తన అనుయాయులతో ఆబస్సులో ఎక్కి అప్పళగన్ను బయటికి యీడ్చి కత్తితో భయంకరంగా పొడిచిచంపివేశాడట. అతనితో పాటు అతని అనుయాయులలో కొందరికి బాగా గాయాలయ్యాయట.

కొండనాలిక్కి మందేస్తే... !

లండనుకు చెందిన 24 ఏళ్ళ పెత్రైస్ సివార్డ్ అనే అమ్మాయి బకాసురుని పెద్ద చెల్లెలులా కంచం దగ్గర కూర్చుంటే ఎప్పుడాగాలో తెలియకుండా వో లాగు లాగుతుండట. ఆమె ఒకసారి భోజనంలో అరపౌను లివరు, రెండు పౌనుల కిడ్నీలు, రెండు రొట్టెలు, రెండు పౌనుల పచ్చి బఠానీలు, రెండుపచ్చి కాలిఫ్లవర్లు, వో పౌను లేత కుక్క గొడుగులు (అవీ తింటారుట) వెన్న, బ్రెడ్, అన్నీ కలిపి మింగాయించిందట. తానిహ సన్నపడాలని ఆతాట పడ్డ ఆమె మూడురోజులు పట్టి కాఫీ మీద బతికి, నాలుగోనాడేమో ఇల్లా పట్టు పట్టేసరికి రుద్రుడు కనుపించాడట. దాంతో ఆసుపత్రిపాలై, చికిత్సకు ఫలితం లేక చనిపోయిందట.







ఆరోగ్యంచిందే పళ్ళు, చిగుళ్ళకోసం నమ్మకంగా వాడబడేది లవంగనూనె

కొత్త

ఇదిగో


ప్రామిస్ పళ్ళ పొడి

అనాదిగా వాడబడుతున్న లవంగనూనెతో కూర్చినది

లవంగనూనెతో కూడిన ప్రామిస్ పళ్ళపొడి మీకెలా తోడ్పడుతుందో చూడండి.

- నోటిలో దుర్వాసనను, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగిస్తుంది. మీ నోటిని శుభ్రంగా రూపొందిస్తుంది.
- మీ చిగుళ్ళ ఆరోగ్యం చిందించేలా చేసి అతి మెల్లగా రుద్దుతుంది.
- మీ పళ్ళను తెల్లగా తళతళలాడేలా చేస్తుంది.
- పిప్పరమెంట్ మరియు లవంగనూనె యొక్క సాటిలేని రుచి.

బల్సారా




కొత్తది. సాటిలేనిది. లవంగనూనె గలది ప్రామిస్ పళ్ళపొడి

CHAITRA-BLS-438 TEL

పెద్దకథ

ప్రారంభం



చిక్కని నల్లటోపీ

కన్నబాబు

మా ఇంటికి రైలుస్టేషను ఇరవై మైళ్ళ దూరంలో ఉండేది. మరో వూరు ప్రయాణంలాగా ఉండేది. అప్పుడు నాకు ఆరేళ్ళు.

నా పదిహేనవ యేటికి యీ రెండింటి మధ్య దూరం సగానికి తరుక్కుపోయింది. నాకు ఇరవై యేళ్ళు వచ్చేటప్పటికి ఆ దూరం రెండు మైళ్ళకి ముడుచుకు పోయింది. ఈ మార్పు తల్చుకుంటే నాకే ఆశ్చర్యంగా వుంటుంది.

ఇళ్ళు మారుతూ మావాళ్ళు క్రమేణా రైలు స్టేషనుకి దగ్గరగా వెళ్ళనూలేదూ, దార్లో ఇళ్ళనీ, వీధుల్నీ పడగొట్టుకుంటూ రైలు పట్టాలు మా యింటికి దగ్గరగా రానూ లేదు. కానీ యీ రెండు బిందువులకీ మధ్య వున్న దూరం తగ్గిపోయిందనటంలో అబద్ధం లేదు. లెక్కల్లో నున్న అదృశ్యం అవడం అక్షరాలా నిజమే. కాని ఒకనాటి నిజంలో నున్న శూన్యం అవతే అబద్ధం నిజమౌతుందని నమ్మడానికి నాకే సాహసం చాలదు. మరైతే ఇది మాత్రం నిజం—మా ఇంటికీ రైలు స్టేషనుకీ మధ్య వున్న దూరం తగ్గిపోవడం. దీనికి సాక్షులు ఒంటెద్దుబండి వెంకన్నా, జటకాబండి సాయిబున్నూ. కాని వీళ్లిద్దరూ ఇప్పుడు కీర్తిశేషులే! ఈనాటి సాక్షులు ఆటో రిక్షావాళ్ళూ టేక్సీవాళ్ళున్నూ. అయితే వీళ్ల దూరాలూ బేరాలూ నిలకడ కావు. వీళ్ళ బళ్లకు మీటర్లున్నా సాక్ష్యానికి సాహసించవు.

గోపాలం పంతులు రైల్వేలో చిన్న మేష్టుగా పింఛను తీసుకొని మా వెనక వీధిలో వారి స్వంత ఇంటికి చేరుకునే నాటికి అక్కడికీ రైలు స్టేషనుకీ అయిదు మైళ్ళు. ఇప్పుడు అతనుంటే ఎంత బావుణ్ణు! అది నా భ్రమ. నిజానికి రిటైరయిపోయిన చిన్న మేష్టు ఇంటికీ రైలు స్టేషనుకీ మధ్య దూరం ఎంత ఉంటేనేం? అయినా అనుకోక తప్పదు. అది అసంభవమే అని తెలిసినా అనుకోడం సహజమే కదా! అవును ఎంతబావుణ్ణు, అయిదు మైళ్ళు రెండు మైళ్లకు కుంగిపోయిన యీరోజు గోపాలం పంతులు బతికే ఉంటే ఎంత బావుణ్ణు! ముప్ఫైయేళ్ళ క్రితం చచ్చిపోయిన ఆ చిన్నమేష్టు ఇంకా నా మెదళ్లో మెదులుతూనే ఉంటాడు—ఇంకో వూరు మా వూళ్లోనే మరో వీధిగా మారిపోయిందన్న విషయం గుర్తుకొచ్చినప్పుడల్లా.


గోపాలం పంతులు నిజంగానే చచ్చిపోయాడు. ఈ నిజం ఆ వీధిలో అందరికీ తెలుసు. బంధువులకి తెలుసు. రైల్వే అధికార్లకి తెలుసు. వూళ్ళో హరిదాసులకీ తెలుసు. ప్రత్యక్ష సాక్ష్యం— అతని భార్యకు తెలుసు. అందుకే ఆమె గాజులు తీసేసింది. బొట్టు పెట్టుకోడం మానేసింది. సైను పంచలేగాని అంచులున్న చీరలు కట్టదు. ఆమె పట్టు చీరలు చెరి సగంగా కూతురూ కోడలూ వాటాలు వేసుకున్నారు, ఆమె నగలతో పాటుగా. నూలు చీరలు కొన్ని బొంతల్లోకి వెళ్ళిపోయాయి. మరికొన్ని పత్తు దిన్నెలుగా కొత్త జీవితాలు గడుపుతున్నాయి. ఇన్ని సాక్ష్యాలు నిటారుగా కనిపిస్తున్నా నా మెదడులో మేట వేసుకుపోయిన గోపాలంపంతులు పంచభూతాల్లోనూ పచ్చి పచ్చిగా రంగరించుకు పోయాడని ఎందుకో నేను ఒప్పుకోలేక పోతున్నాను. మెదడులో మనిషి మెదలకుండ పడుంటే ఏ బాధా ఉండేది కాదు. కాని అప్పుడప్పుడూ ఎక్కడో దగ్గర అతను అవుపడుతూనే ఉంటాడు. అప్పుడు ఒళ్లంతా ఝల్లుమంటుంది. "గోపాలం పంతులు కాదులే, అతన్ని పోలిన ఇంకెవరో అయ్యుంటాడ"ని నమ్మిక కలిగించుకొని తమాయించుకుంటూ వుంటాము. కాని, ఏం లాభం?

సిగ్నలరుగా ఉద్యోగం ప్రారంభించిన గోపాలం పంతులుకి తొందర్లోనే అసిస్టెంటు స్టేషను మాస్టరు ప్రమోషను దొరికింది. అందుకు అతన్ని అందరూ అభినందించారు, ఇద్దరు ముగ్గురు తప్ప. అతనూ ఆనందించాడు. అయితే అంత తక్కువ అనుభవంలోనే చిన్న మేష్టు అయిన గోపాలం పంతులు చివరదాకా చిన్న మేష్టుగానే ఉండిపోవడం చిన్న వింతగానే కనబడవచ్చు. కాని అందులో అతని తప్పు ఏమీ లేదు. నిజం చెప్పుకోవాలి మరి. పెద్ద మేష్టు అవగల అవకాశాలు రెండుసార్లు దొరికాయి. కాని సరిగ్గా ఆ సమయానికే రెండు సమస్యలు ఎదురయ్యాయి. పాపం, మొదటి అవకాశం వదులుకొని అల్లుడికి టిక్కెట్టు కలెక్టరు ఉద్యోగం సంపాయించి పెట్టాడు. ఎస్సెల్సీ మూడుసార్లు డింకీకొట్టినా వంశాన్ని నిలబెట్టిన ఏకైక కుమార రత్నానికి బుకింగ్ ఆఫీసులో గుమాస్తాగిరీ కోసం తన పెద్దమేష్టు ప్రమోషన్‌తోపాటు కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పెద్ద కేకు కూడా క్రిస్మసు పండగ రూపేణా దక్షిణగా డి.పి.ఓ సాండర్సు దొరకి అర్పించుకున్నాడు. ఆనందంగా జారవిడుచుకున్న అవకాశం ఇది.

అప్పటికే గోపాలం పంతులు జీవితంలో పగలు రాత్రి, రాత్రి పగలూ అయిపోయింది. రాత్రో పగలో రోజుకు ఎనిమిది గంటల నిద్ర

ఉంటే చాలు అతనికి. ఆ ఎనిమిది గంటల నిద్రా అతను ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే నిరాటంకంగా తీసుకోగలడు. అదీగాక అతని మనస్తత్వమేవేరు. "ఉద్యోగం పురుష లక్షణం" అనే అన్నారుగాని, ఫలానా ఉద్యోగమే పురుష లక్షణమని గాని, లేక ఫలానా అంత ఎత్తు ఎదిగితేనే పురుష లక్షణమని గాని మన పూర్వీకులు నిర్వచించలేదు గదా! అంచేత ఏ వుద్యోగం అయితేనేం? "చిన్నా" "పెద్దా" డాబుసరు లెందుకులే అనుకున్నాడు. అటువంటి మనస్తత్వం ఉండడం కూడా ఒక విధంగా లాభమే అయింది లేకపోతే "పెద్ద మేష్టు" గోపాలం పంతులుకి కొడుకూ, అల్లుడూ నిరుద్యోగులే అని నలుగురూ అనుకోపోదురా! ఎంత పెద్దమేష్టయినా మూడు కుటుంబాలకి సరిపడ్డంత భవంతి ఇస్తారా రైల్వేవాళ్ళు? మూడు కుటుంబాలు పోషించాలంటే మజాకానా? ఉద్యోగం లేకుండా ఇంటో కూచోడం కూడా మజాకా కాదు. అయినా యథాశక్తి ఏవో వ్యాపకాలు చేస్తూనే ఉండేవారనుకోండి? కొడుకూ అల్లుడూనూ. మంగళవారం గుర్మసీనీ, బుధవారం బహాల్గారోడ్డూ, గురువారం రైరంగపూరూ, ఆదివారం బాదంపహారూ వెళ్ళి సంతలో చవగ్గా కూరగాయలు కొనేవారు. టిక్కెట్టు లేకుండానే రైల్లో వెళ్ళొచ్చనుకోండి అయితే మట్టుకు? వెళ్ళిన వూళ్ళే వెళ్తూ, కొన్న కూరలే కొంటూ అలా ఎంతకాలం గడుపుతారు? అప్పుడూ అప్పుడూ టి. సి. రిపోర్టు చేసేవాడు అల్లుడు. టిక్కెట్లు అమ్మడం సరదా కొడుక్కి. అవి చిన్న స్టేషన్లు కాబట్టి చిన్నమేష్టు బాధ్యతలే ఆ పనులన్నీ, సిగ్నలింగు నేర్చునామని ఆదిలో కలకత్తా నుంచి "కట్టు, కడ" డమ్మీ తెప్పించాడు గోపాలం పంతులు. అక్షరాలన్నీ అల్లుడు తొందర్లోనే గుర్తుపట్టేసాడు. ఏం కావాలన్నా ఆ టెలిగ్రాపు డమ్మీమీద "కట్టు కడ, కట్టు కడ" బజాయించి మావగారికి చెప్పగలడు. కాని, పాపం, అదేం ఖర్మమో ఎంత నెమ్మదిగా కొట్టినా మావగారు చెప్పేది మాత్రం అల్లుడికి అర్థమయి చచ్చేది కాదు. అయితే గోపాలం పంతులుకి మాత్రం అనుమానం లేకుండా అర్థం అయిపోయింది. అంతే. దురక్కడితో ఆ ప్రయత్నమే విరమించుకున్నాడు మావగారు. కొడుకు అసలు ఆ డమ్మీ జోలుకే పోలేదు. అంచేత "పెద్ద మేష్టు" ప్రమోషన్ను ఆ ఇద్దరి కోసం ముదుపుకట్టి అవకాశం దొరగ్గానే ఉపయోగించేసుకున్నాడు— అడ్డాబ తురుపు ముక్కల్లాగా.

ఏదైతేనేం చిన్న మేష్టు గోపాలంపంతులు చిన్నమేష్టుగానే ఉద్యోగం చాలించాడు. సొంత వూళ్ళో పనిచేస్తూ వుండగా రిటైరయాడు కాబట్టి సాధారణంగా రైల్వేవారు ఉచితంగా ఇచ్చే సామానుల వేగనూ, పశువుల వేగనూ అవసరం లేకపోయింది. ఒక రెండెడ్ల బండిలో గోపాలం పంతులు సామానంతా ఇమిడి పోయింది. బండి వెనక కమ్మలకి రెండు కన్నెలూ ముళ్ళు పడగానే దూడలు రెండూ




దాటింతటవే అవుల పొడుగులకి పక్కగా నడిచాయి. తెల్లగుడ్డ కప్పిన నల్లగొడుగు నీడలో గోపాలంపంతులు పశువుల వెనక నడిచాడు, మేజోళ్ళు లేని పాదాలకు లేసూ, బకిల్సూ అవసరంలేని పంపుషూ లక్షణంతో. ఎప్పుడూ కట్టుకునే పంచే కట్టుకున్నాడు. ఎండ కాస్త ముదిరినా అలవాటు ప్రకారం పొడుగు చేతుల చొక్కా మీద రైల్వే వాళ్ళిచ్చిన తెల్ల కోటు వేసుకొని తల మీద చిన్నమెత్తు నల్లటోపీ పెట్టు కున్నాడు. కోటు ఇత్తడి బొత్తాల మీద బి. ఎన్. ఆర్ అన్న ముక్కాక్షరాలు ఒక దాంట్లో ఒకటి ఇరుక్కుని వున్నాయి. నల్లటోపీకి పిన్నుతో అతికిన ఇత్తడి బిళ్ళ మీద 'అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్' అన్న ఇంగ్లీషు పదాలు బిళ్ళచుట్టూ పరుచు కున్నాయి. బిళ్ళకి మధ్యగా మళ్ళీ ఆ బి.ఎన్. ఆర్. దొంతర అక్షరాలే లాంఛనంగా ముందుకు చూస్తున్నాయి. గోపాలం పంతు లుకి పక్కగా కబుర్లు చెబుతూ పాయింట్సు మన్ అప్పారావూ, స్టేషను జెమెదారు రంగయ్యా నడిచారు. అప్పటికి వారం రోజులు ముందే ఓ మంచి ముహూర్తాన వాళ్ళ వాటాలో పాలు పొంగించుకోటం జరిగి పోయింది కాబట్టి అప్పారావూ, రంగయ్యా బండిలో సామాను ఇంట్లో చేరవేస్తూ ఉండగానే గోపాలం పంతులు స్నానంచేసి మడికట్టుకున్నాడు. ఉద్యోగధర్మంలో దేశాలు చూసిన గోపాలంపంతులు బ్రాహ్మణ్యం విలబెట్టుకున్నా ఛాందసానికి మాత్రం స్వస్తి

బిళ్ల లేని నల్ల టోపీ

చెప్పాడు. అంచేత భోజనాలగదిలోనే అప్పారావుకీ, రంగయ్యకీ వడ్డించింది గోపాలం పంతులు భార్య – భర్త భోజనం అయ్యాక. నీలిరంగు పొట్టిలాగూ, పొట్టిచేతుల నీలిచొక్కా, నీలిగుడ్డ తలపాగాలతో అప్పారావూ, రంగయ్యా శలవు తీసుకున్నారు, భోజనాలవగానే. ఇద్దర్నీ వీధి చివర వరకూ సాగనంపాడు గోపాలం పంతులు. తిరిగివచ్చాక టేబిలుమీద వున్న నల్లటోపీ వేపు రెప్ప వాల్చకుండా కాస్సేపు చూసాక పిన్ను నొక్కి బిళ్లను టోపీ నుంచి వేరుచేసాడు. శూన్యంగా దానివేపే చూస్తూ అప్రయత్నంగానే ఆ బిళ్ళని ఓసారి తన పంచతో తుడిచాడు. తనలో తానే చిన్నగా నవ్వుకొని బీరువా సొరుగు తెరిచి అమృతాంజనం డబ్బాలో భార్య నగలతో పాటూ దాన్ని భద్రపరిచాడు. కనుబొమ్మలు రెండూ రెండు బొటనవేళ్ళతోనూ ఓసారి తుడుచుకొని ముందుగదిలోకి వెళ్ళాడు గోపాలంపంతులు. సామాను సద్దు తున్నప్పుడే అప్పారావు ఫోటోలన్నిటినీ పొడిగుడ్డతో తుడిచి మేకులతో గోడలకి తగిలించాడు. వాటిని పరిశీలనగా పదినిమిషాలు చూసి క్రమబద్ధంగా వాటి స్థలాలని మార్చాడు గోపాలంపంతులు. ఒకవూరు నుంచి మరో వూరు బదలీఅయి వెళ్ళినప్పుడు తీసిన గ్రూపు ఫోటోలు అవి. తేదీలూ, ఇతర వివరాలూ ఇంగ్లీషులో ప్రింటు అయి ఉన్నాయి వాటి మీద.

ఆరోజు గోపాలంపంతుల్ని సాగనంపడానికి ఒక్క అప్పారావూ, రంగయ్యే వెళ్ళేరంటే మిగతా ఉద్యోగులకి అతనిమీద గౌరవం తక్కువనో, అసలు లేనేలేదేమోఅని మాత్రం మనం అపార్థం చేసుకోకూడదు. బి ఏ. వరకూ చదువుకొని ఇప్పుడిప్పుడు వచ్చిన కుర్రాళ్ళు తప్ప పెద్దమేష్టారంటే రైల్వే సిబ్బంది అందరికీ అతనంటే వెర్రి అభిమానం. డ్యూటీలో లేని ప్రతి ఉద్యోగీ చిన్న ఊరేగింపులాగా గోపాలంపంతుల్ని ఇంటి వరకూ సాగనంపదల్చుకున్నవారే. కాని గత సాయంకాలం గ్రూపుఫోటో అంతు పూర్తి కాగానే ఉపన్యాసానికీ, ఉపదేశానికి చిక్కని పద్ధతిలో గోపాలంపంతులు మిత్రులందరికీ ధన్యవాదాలు చెప్పి, తాను డ్యూటీ పూర్తి చేసుకొని వెళ్ళిపోతున్నాననీ, వాళ్ళింకా డ్యూటీలోనే ఉన్నారు కాబట్టి తీరిక సమయాల్లో రెస్టు తీసుకోడమే మంచిదిగాని శరీరానికి ఎక్కువ శ్రమ కలిగించడం అంత మంచిదని కాదనిచెప్పి ఊరేగింపు ప్రయత్నం విరమించుకోమని ప్రార్థనల్లా వినబడే ఆదేశం జారీ చేసాడు. ఆ చెప్పే ధోరణిలో 'డ్యూటీ' అన్న పదానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చాడా అని అనిపించింది కొందరికి. కేవలం అతని మాటమీద ఉన్న గౌరవం చేతే ఊరేగింపు ప్రయత్నం మానుకున్నారు రైల్వేబృందం. బెంగాలీ బడాబాబూ మాత్రం ఆ రెండెడ్ల బండి వెనకాల రైల్వేపొలిమేర వరకూ వెళ్ళి, ఇన్స్టిట్యూటు అవతల మర్రిచెట్టు నీడలో ఆగి, వాళ్ళ ఆచారం ప్రకారం, గోపాలం పంతులు పాదాలకి నమస్కారం పెట్టాడు. భాష బాగా ఎరిగిన గోపాలం పంతులు బెంగాలీలోనే ఏదో చమత్కారంగా అన్నాడు. ఆ మాటకు బడాబాబూ జోరుగా నవ్వి గోపాలం పంతుల్ని కౌగలించుకున్నాడు.

కొత్త జీవితంలో మొదటి నెల రోజుల లోనూ గోపాలం పంతులు బంధుమిత్రుల ఇళ్ళకు నాలుగైదుసార్లు చెక్కరు కొట్టాడు వాళ్ళూ అతనింటికి తరచు వచ్చేవారు. ఎంత మంది వచ్చినా, ఏ వేళప్పుడు వచ్చినా వాళ్ళందరికీ 'చా' కలిపి ఇవ్వడానికి విసుక్కునేది కాదు అతని భార్య. మరీ దగ్గర చుట్టాలూ, ఇళ్ళు బాగా దూరం ఉన్నవాళ్ళు భోజనాలు కూడా చేసి ఇళ్ళకి పోయేవారు. గోపాలం పంతులు మాట్లాడుతూ ఉంటే గంటలు నిముషాల్లాగా తిరిగిపోతూ ఉండేవి.



బిళ్లలేని నల్లటోపీ

తన ముప్ఫైయ్యేళ్ళ రైల్వే జీవితంలో లెక్కలేనన్ని అనుభవాలు అతనికి ఎన్నిసార్లు విన్నా మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా చెప్పే వాడు తన అనుభవాల్ని. ఒక్కొక్కటీ ఒక్కొక్క కథగా రాయొచ్చు. అయితే కథలు చెప్పడమే గాని వాటిని కాగితం మీద పెట్టడంలో అభిలాషలేని గోపాలం పంతులు అనుభవాలు ఊరంతా చెప్పుకోడమే జరిగిందిగాని అచ్చులోకి మాత్రం రాలేదు. ఓ సారి బిసంకటక్కులో ఏం జరిగిందో తెలుసా? పోర్టరు డొంబురోగాడికి పెద్ద కుదుపుతో మలేరియా జ్వరం వచ్చింది. పాపం వాడికి ఆడదిక్కులేదు, గోపాలం పంతులుకి మరో మనిషి సాయం లేనట్టే. వాణ్ణి టేబులు మీద పడుకోపెట్టి ఇంట్లో ఉన్న రగ్గులన్నీ తెచ్చి వాడిమీద కప్పేడు. డిస్టెంటు సిగ్నలు దీపం మరి ఎవరు వెలిగిస్తారూ? అది బ్రాంచిలైను. తక్కువ బళ్లు. చిన్న వూరు ఇన్ని కారణాల చేత రాత్రంతా దీపం వెలిగించి ఉంచకూడదు. అనవసరంగా కిరసనూనె దండగ. అది రైల్వే అధికారుల ఆదేశం. అందుచేత బండి వచ్చే ముందు అరగంట వెలగడానికి సరిపడ్డ కిరసనూనె మాత్రం పోసి సిగ్నలు దీపం వెలిగించాలి. ఆ రాత్రి మరి డొంబురోగాడు చావు బ్రతుకుల మధ్య కొట్టుకుంటున్నాడు. ఏం చెయ్యాలి? సిగ్నలు దీపం వెలిగించాలంటే మైలు దూరం నడవాలి. అర్ధరాత్రి. చిట్ట చీకటి. దీపం వెలిగించకపోతే బండి అక్కడే ఆగిపోతుంది. గూడ్సుబండి అయితేనేం, ఆ వూళ్లోనే ఆగకూడని బండి ఊరవతల డిస్టెంటు సిగ్నలు దగ్గర ఆగిపోతే ఎలాగు? 'ఛ' అలా జరగడానికి వీల్లేదనుకున్నాడు. ఓ చేత్తో పెద్ద కాగడా మరో చేత్తో కిరసనూనె సీసా పట్టుకొని తానే బయల్దేరాడు. సిగ్నలు మెట్లు నేర్పుగా ఎక్కి దీపం వెలిగించాడు. దిగబోతూ ఉంటే ఏం కనిపించిందనుకున్నారు? దర్జాగా కూచొని తనకేసే చూస్తోందొక పెద్ద ఎలుగ్గొడ్డు. దాన్ని భయపెట్టి తప్పించుకొని స్టేషనుకు తిరిగి వచ్చి లయను క్లియరు చక్కాన్ని సరిగ్గా సమయానికి డ్రైవరుకి స్వయంగా ఎలా అందిచ్చాడో గోపాలం పంతులే చెప్పాలి. మరోసారి భుషండపూరులో ఏం జరిగిందో విన్నారా? ఇది తప్పకుండా మీరు వినాలి. హెడ్డాఫీసు

కాలిన మనసుకు ...!

జ్ఞాపకాలు
అనుభూతి రూపకాలు
రాగానుబంధం
ఆత్మీయ సంబంధం
ప్రేమ ప్రణయం
అనురాగం
భావాల సృష్టిలా
స్వర్గం నరకం
కాలిన మనసుకు
అంతా గందరగోళం
అగమ్యమయం !

— యస్. యస్. రెడ్డి

నుంచి గాజుస్టేషన్ దొర సాహిబ్ జరిగే తనిఖీకి వచ్చాడు. సెలూను ప్లాట్‌ఫారంలో వుంది. దొర సాయంకాలం విశ్రాంతి తర్వాత ఓ పలె పిల్లను పట్టుకున్నాడు. ఆ పిల్ల పాపం బతిమాలింది. ఆ గోల విన్న గోపాలం పంతులు పరుగులమీద సెలూనుకి వెళ్లాడు. ఈలోగా నాలుగు మూలల నుండి బాణా కర్రలతో పల్లె జనం కెరటాల్లా ఆ సెలూను మీద విరుచుకుపడ్డారు. వాళ్లతో ఒరియా భాషలో ఎంత సముదాయింపుగా మాట్లాడాడు! పాతుకుపోయిన రాతి బొమ్మలా గా ఎదురు ప్రశ్న వెయ్యకుండా గోపాలం పంతులు చెప్పిందంతా విన్నారు. క్షణంలో సెలూన్లోని పిల్లని వాళ్ల చేతుల్లో పెట్టాడు. రెండు రోజులు ఉండవలసిన దొర తెల్లారే సరికి సెలూనుతోసహా గాయబ్ అయ్యాడు. గారెన్ రిచ్‌తో మాట్లాడి త్వరగా వెళ్ళవలసిన గూడ్సు బండిని ఆపి అర్ధరాత్రి దొరగారి సెలూన్ని దానికి తగిలించాడు. బండి కదిలి వెళ్లేవరకూ దొరగారు కిటికీతలుపులు కూడా తెరవలేదు. సెలూను పెట్టెని గూడ్సు బండికి తగిలించడం ఏం అంత విశేషం కాకపోయినా, హోరుమంటూ ఎగిరెగిరి పడుతున్న కెరటాల్ని ఎలా ఆపకట్టాడో అతని నోటంటే వినాలి. ఒక సెంచరీ తన ముప్ఫై సంవత్సరాల నౌకరీ లోనూ గోపాలం పంతులు అనుభవాలు కోకొల్లలు. అవన్నీ కాగితం మీదికే వస్తే బి.ఎస్. ఆర్. ఓ. పి.పి. ముప్ఫైయ్యేళ్ళ ప్రామాణికచరిత్ర అగాధ ఉద్గ్రంధమౌతుందనిపిస్తుంది.

ఫారుఫారం డింక్‌కొడితేనేం, అపాటి ఇంగ్లీషు మా చక్కా రాయగలడు గోపాలం పంతులు. నిజంగా రాయాలనే అనుకుంటే ఓ పుస్తకం రాసే ఉండుడు. నాలుగు రాళ్లూ చేతికొచ్చేవి. కాని ఎందరో సహోద్యోగుల్నీ, చాలమంది ఆఫీసర్ని నవ్వులపాలు చెయ్యటం జరుగుతుందని గ్రంథ రచన ప్రయత్నమే తలపెట్టలేదు.

గోపాలంపంతులు సగర్వంగా, మహా ఆనందంగా చెప్పే కథలన్నీ పూలమొక్కలకి సంబంధించినవే ఎక్కడెక్కడ్నుంచి తెప్పించేవాడో ఆ పూల మొక్కల్నీ, విత్తనాల్నీ! ఓ కలకత్తానా, ఓ పూనానా, డార్జిలింగా చివరికి ఝార్సుగాం నర్సరీలనుంచి కూడ తెప్పించే వాడు. కాలం కాని కాలంలో, సరిపడని మట్టిలో కూడ వాటిని ఎంత అద్భుతంగా పెంచాడో గోపాలం పంతులే చెప్పనక్కర్లేదు ఉత్సాహం వుండి వివరాలు తెలుసుకోవాలనుకున్నవాళ్ళతో గార్డెన్‌రిచ్ ఫైళ్ళల్లోని కాగితాలు కంఠాలు విప్పి చెప్తాయి. ఎంత చిన్న స్టేషను అయినా పారిశుధ్యానికీ, మొక్కల అందానికీ అతను పని చేస్తున్న స్టేషనుకే తరుచుగా మొదటి బహుమతి దొరికేది. పెద్ద దొర ట్రోఫీని పెద్ద మేష్టు చేతికి అందిస్తున్నట్టూ ఉన్న ఫోటో రైల్వేవాళ్ళ పత్రికలో పడితేనేం? అంత మాత్రాన గోపాలంపంతులు ఆనందం అరవీసమైనా తగ్గలేదు. ట్రోఫీ ఎవరు పుచ్చుకుంటేనేం? బహుమానం తాను పనిచేస్తున్న స్టేషనుకేకదా వచ్చింది! అదే అతనికి ఆనందం. ఆ మొక్కలూ, వాటి కొమ్మల్లోంచీ పొడుచుకు వచ్చిన రకరకాల, రంగురంగుల ఆకులూ, ఆ ఆకుల సందుల్లోంచీ దోబూచు లాడుతున్న పువ్వులూ, అన్నీ అతని వేళ్ళల్లోంచే పుట్టాయి; అతని చేతులమీదే పెరిగాయి. అదే అతనికి ఆనందం. తన కృషి ఫలించడమే ప్రధానం గాని ఆ కృషికి ప్రతిఫలం ఏమిటి, ఎవరికి అన్న ప్రశ్నలే వేసుకోలేదు గోపాలంపంతులు. అడపా తడపా రైల్లు ప్రయాణాలు చేసేవాళ్ళు ఏ స్టేషనైనా పూల మొక్కలతో అందంగానూ, ప్లాట్‌ఫారం శుభ్రంగానూ కనపడితే మంచినీళ్ళు బండికి తెచ్చే పానీవాలానో, టీ, కాఫీ కుర్రాళ్లనో పిలిచి అడిగేవారు—"గోపాలంపంతులు యీ వూళ్ళో పనిచేస్తున్నాడా?" అని. డ్యూటీలో లేకపోయినా తానూ పక్కగాఉండి పాయింటుమన్‌తోపాటు మొక్కలకి గొప్పులు పెట్టడమో, నీళ్ళు పొయ్యడమో చేసినట్టే, పాసింజరు బండి వచ్చేముందూ, వెళ్ళిపోయాక కూడ ప్లాట్‌ఫారం తుడిచే చప్రాసీకి పక్కగా తానూ ఉండేవాడు. తెల్లగుడ్డ కప్పిన నల్ల గొడుగు మొనతో సిగిరెట్టుకల్నీ, పెత్త కాగితాల్నీ గుచ్చి, అవొక దొంతర కాగానే చెత్తల కుండీలో జారవిడిచేవాడు గోపాలం పంతులు. అదొక తక్కువ పనిగా ఎతనూ అనుకోలేదూ, తన పనిలో అనవసరంగా వేలు దూరుస్తున్నాడన్న భావన చప్రాసీకీ కలిగేదికాదూ. ప్లాట్‌ఫారం మళ్లీ శుభ్రంగా కనపడగానే పరస్పరం సంతృప్తిగా చూసుకొని, ఇద్దరూ చిన్నగా నవ్వుకునేవారు.

డ్యూటీ చేస్తున్నా, మొక్కలకి గొప్పులు పెడుతున్నా, నిజానికి అన్ని సమయాల్లోనూ చిన్న నవ్వు గోపాలం పంతులు ముఖానికి అతుక్కుని వున్నట్టే పెదాల మధ్యనుండో నాశిక, చివరినుండో తెలుసుకోడానికి వటు దొరకని పద్ధతిలో చిన్న కూనిరాగం ఒకటి అతను విని పిస్తూనే ఉండేవాడు. కొత్తవాళ్ళకి అది కూని రాగం. రోజూ విన్నవాళ్ళకి అది పాత పాటే. అయినా వినుపు వచ్చేదికాదు పదే పదే విన్న వాళ్ళు పదాలు తెలీకపోయినా అదే రాగాన్ని అడపా తడపా లంకించుకునేవాళ్ళు ఆ రాగాలాపనంలో ఉండగా టెలిఫోను గాని మోగితే రిసీవరు ఎత్తినా రాగం పూర్తయ్యేవరకూ 'హలో' అనేవాడు కాదు గోపాలంపంతులు.

ఓసారి డి. టి. ఎస్. జేమ్సుదొర తనిఖీకి గోపాలంపంతులు మంచి పనివాడే అని తెలిసినా ఉద్యోగధర్మం కాబట్టి జేమ్సు దొర స్టేషను డైరీ కాగితాలు వెనకా ముందూ తిప్పుతున్నాడు. తన పనేదో తాను చేసుకుంటూ కూనిరాగం అందుకున్నాడు గోపాలంపంతులు. దొర కళ్ళు కాగితాలమీదే వున్నా చెవులు రెండూ గోపాలంపంతులు సంగీతాన్నే మెదడుకి పంపిస్తున్నాయి. తలెత్తి గోపాలం పంతుల్ని ప్రశ్నించాడు దొర—

"ఈజ్ దిస్ ఎ పాప్యులర్ సాంగ్ ఇన్ యువర్ లేంగ్వేజ్, పాల్?"

"యస్సార్"

"సవుండ్సు వెరీ ఇంటరెస్టింగ్."

"థాంక్యూ, సార్."


"విల్యూ ప్లీజ్ సింగిట్ ఎగెయిన్?"


"యస్సార్. నన్నునా నానానన నన్నునాన నన్నునా."

"వెరీగుడ్" అని దొర కూడ గోపాలం పంతులుతో గొంతు కలిపాడు—

"నన్నునా నానానన నన్నునాన నన్నునా."

తణిఖీ పూర్తిచేసి సెలూనుకి వెళ్ళిపోతున్న దొర ఆ పదాలనే పలికించుకుంటూ అల్లంత దూరం వెళ్ళాక తిరిగి వచ్చి—





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

నీరక్షీరాల సామ్యం

నీరక్షీరాల పోలికగల సామెతలు చాలా ఉన్నాయి. అమాయకులై, అందరు చెప్పేవి నిజమే అని నమ్మేవారిని గురించి "పాపం. ఆయన నల్లనివన్నీ నీళ్ళూ, తెల్లనివన్నీ పాలూ, అని నమ్ముతాడు" అని అంటారు. పాలూ, నీళ్ళూ కలిపివుంటే హంస మేలైన పాలనే తీసుకుని నీటిని విడిచి పెడుతుందని అంటారు.

పదిశేర్ల నీళ్ళలో పావుశేరో, అర్థశేరో పాలు కలిపితే ఆ పాల స్వరూపం నశించి పోతుంది. ఆ పాలు నీళ్లకిందనే లెక్క అవుతాయి. కాని, పది శేర్ల పాలలో పావుశేరు కాని, అర్థశేరు కాని నీళ్లు కలిపితే వాటికి పాల గుణం అబ్బి పాలుగానే చెలామణీ అవుతాయి. ఈ సామ్యాన్ని మంచి చెడ్డలకు తీసుకుంటారు,

పదిమంది చెడ్డవాళ్ళతో కలిసి ఒక మంచివాడు ఉంటే వాడికిన్నీ చెడ్డగుణాలే అలవాటు అవుతాయి. అలాగే పదిమంది మంచివాళ్లతో కలిసి మెలిసివుంటే చెడ్డవాడు కూడా మంచివాడుగా చెలామణీ కాగలడు. తానేదయినా చెడ్డపనిచేస్తే—దానివల్ల తనలోచేరిన ఆమంచివారికి కూడా చెడ్డపేరు తన మూలంగా వస్తుందనే భీతికూడా కలగకపోదు. అందువల్ల అతడు క్రమంగానయినా తన చెడుగుణాలను పోగొట్టుకొని మంచి గుణాలకు అలవాటు పడతాడు. అందువల్లనే మన ప్రాచీనులు "సంసర్గజా దోషగుణా భవంతి" అని చెప్పి ఉన్నారు.

చెడ్డవాడు మంచివారి స్నేహంచేస్తే బాగుపడుటకు మంచి అవకాశం ఉన్నది.

మంచివాడు చెడ్డవారితో స్నేహం చేసినట్లయిన ఆ చెడ్డవారి గుణాలే మంచివానికిన్నీ కలుగుతాయని సర్వసాధారణంగా చెప్తారు. ఆ మంచివాడు దృఢచిత్తుడై ఉన్నయెడల అతనికి చెడ వారితో ఎక్కువ పరిచయంఉన్నా చెడిపోడు అట్టివాడు ఎవరితో కలిసి మెలిసి వున్నా 'తామరాకుమీది నీటిబిందువు'వలె నిర్లిప్తుడుగానే ఉంటాడు. నీరక్షీరాలు కలిసివున్నప్పుడు హంస తనకుండే శక్తిసామర్థ్యాలవల్ల ఆ రెండిటినీ వేరుచేస్తుందని అంటున్నారు గదా!

ఆ విధంగానే మనుజుడు దుర్జనులతోకలిసి మెలిసి, అభేదంగా తిరుగుతూ వున్నా, వారి గుణాలను వేటినీ అలవాటు చేసుకోక అంటకుండా, ముట్టకుండా వుంటాడు ఆ చెడు స్వభావం గలవారిని మంచి మార్గంలోకి త్రిప్పడానికి ప్రయత్నిస్తాడు. అది సాధ్యంకానప్పుడు తటస్థంగా ఉంటాడు. ప్రమాద పరిస్థితి ఏర్పడినప్పుడు తప్పకుని దూరంగా తొలగిపోతాడు. స్వాభావికంగా ఉత్తముడైనవాడు ఎట్టి పరిస్థితిలోనూ తన బుద్ధిని చెడ్డమార్గంలోనికి పోనియ్యడు పోనిచ్చినవాడు ఉత్తముడని చెప్పలేము.

"సార్, విల్యూ కయిండ్లీ టెల్మీ ది వర్డ్సు ఆఫ్ ది సాంగ్?" అడిగాడు.

"యస్సార్" అంటూ పరమానందంతో గోపాలం పంతులు రాగాన్ని పదాల్లోకి మార్చి పాడాడు—"దొడ్డమ్మా? గోదావరిపుష్కరాల వింతలూ."

"వాటీస్ ది మీనింగ్ ఆఫ్ ది వర్డ్సు, సింగ్?" అడిగాడు ఆతగా దొర.

"ఇట్ ఈజ్ ఇంపాసబుల్ టు ఎక్స్‌ప్లయిన్ సార్. ఇట్ ఐ టెల్యూ సార్, ఇట్సీజ్ ఎ గ్రేట్ సాంగ్" అన్నాడు గోపాలం పంతులు.

బిళ్లలేని నల్లటోపీ

నిరుత్సాహం ప్రదర్శించకుండా నన్నునా మరోసారి రాగాలాపన చేసి—

"వాటీస్ ది టెక్స్ట్ లైన్, సార్?" అడిగాడు దొర.

"ఐ రియల్లీ డోంట్నో, సార్." నిజం చెప్పేసాడు గోపాలం పంతులు, అసహాయతను ప్రదర్శిస్తూ.

క్షణంపాటు ఒకర్నొకరూ మూగగా చూసుకున్నారు. ఇద్దరికీ ఒక్కసారే నవ్వు వచ్చింది. కూడపలుక్కున్నట్టుగా ఇద్దరూ ఒకేసారి ఎత్తుకున్నారు రాగాలాపన—

'నన్నునా నానానన నన్నునాన నన్నునా'

ఈ నన్నునా రాగాన్ని ఆలాపిస్తూనే జేమ్సు దొర సెలూనుకి వెళ్లి పోయాడు. గోపాలం పంతులు చేతిని ఓసారి జోరుగా ఊడించి ఆ అరిగిపోయిన గ్రామఫోను రికార్డులాటిక్కు మాటల బలంతో తన పనిలో మునిగి పోయాడు గోపాలం పంతులు. ఆ ముప్ఫై యేళ్ళూ తరగని నవ్వులాగా, ఆగని రాగం లాగా సాఫీగా సాగిపోయింది గోపాలం పంతులు జీవితం.

(ఇంకా ఉంది)

వారికి చాలినంత లభిస్తున్నదని మీరు గట్టిగా చెప్పగలరా?





"మా డాక్టరుగారు హార్లిక్స్‌ను సిఫారసు చేసినప్పటినించి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను.
మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"


చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏది మంచిదో అది చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు.

అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు.

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్టయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

ఎందుచేతనంటే, చిక్కటి పాలు, మాల్టెడ్ బార్లీ, గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి. అవే ప్రధాన పోషకాహారానికి మూలం.

హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది. మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది.



హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

HTD-HMM-7010

చలికాలంలో వెచ్చదనం అనుభవించండి

కేసరి జీవన్

సేవించండి



శుద్ధమైన కేసరి కల్గిన స్వాదిష్టమైన టానిక్
సంవత్సరం పొడుగునా ఆరోగ్యవంతంగా ఉంచుతుంది

* శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది.
* దగ్గు, జలుబును అరికట్టుతుంది
* శారీరక, మానసిక అలసట, అశాంతిని తొలగిస్తుంది.
* రోజంతా శక్తివంతంగా వుండటానికి తోడ్పడుతుంది.


ఝండు

3 BROTHERS/ZKJ/12881 TEL

మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

కేశవర్ధినిని

చేర్చిన కొబ్బరినూనె





ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి.

ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగడానికి సాంప్రదాయిక రహస్యము—కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.



కేశవర్ధిని ప్రోడక్ట్స్
మద్రాసు-600 087

OBM 6119/TG



కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్లను, ఆనందంగా
కొనచూపులతో పలుసమోదించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
ఐటెక్స్ 38 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX REGD.
Eyetex REGD
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600033
Imageads-AL 1293 Tel



(గత సంచిక తరువాయి)

ముహూర్తం సమయానికి వెంకటరత్నాన్ని ఎక్కడ్నుంచీ చూస్తే పెళ్ళి అంతా స్పష్టంగా కన్పిస్తుందో – అలాంటి స్థలంలో అరుగుపై కూర్చుండబెట్టి శ్రీనివాసరావు అటూ ఇటూ తిరుగుతూ ఏవో పనుల్లో లీనమై పోయాడు!

పెళ్ళికొడుకు పందిట్లోకి వచ్చాడు. 'ఎప్పుడూ పాంట్లువేసే ప్రసాద్ పంచెకట్టులో తమాషాగా ఉన్నాడు?' అనుకొని నవ్వుకున్నాడు వెంకటరత్నం.

పురోహితుడు ఏవేవో మంత్రాలు చదువుతూ వరునితో పూజ చేయిస్తున్నాడు.

పెద్ద ఇత్తడి పళ్ళెంలో తెల్లచీరపై కొబ్బరి బొండాంపెట్టి తెస్తూన్న అమ్మాయినిచూసి వెంకటరత్నం కళ్ళు తళుక్కుమన్నాయి!

అప్పటివరకూ ఆ తతంగమన్నీ విసుగ్గా చూస్తున్న వెంకట్‌కు విసుగుపోయి ఉత్సాహం వచ్చింది!

నిద్రపోతూన్న అతని మానసం ఒక్కసారిగా ఒళ్ళు విరుచుకుని నిదురలేచింది!

'మొత్తానికి ఈ అమ్మాయి ఎవరోగానీ ప్రసాదుకు దగ్గిర బంధువే అయ్యుండాలి!?' అనుకున్నాడు.

స్తంభానికి ప్రక్కగా ఒక ముసలమ్మ ప్రక్కన వరండాలో కూర్చున్నదా పిల్ల! కాస్త జరిగికూర్చుని ఆమెనే పరీక్షగ గమనిస్తున్నాడు వెంకటరత్నం.

గాలికోసం విసనకర్రతో విసురుకునే తపతపా చప్పుళ్ళు, ఆడవారి ఛలోక్తులూ, పసిపిల్లల ఏడుపులూ, ఎపుడో ఇలాంటి పెళ్ళిళ్ళకుగాని కలుసుకోని దూర దూరపు చుట్టాలంతా గోలగోలగా మాట్లాడుకునే మాటలూ, పురోహితుల మంత్రాలూ, భజంత్రీల సంగీతమూ – ఏవీ విన్పించుకోలేనంత ఏకాగ్రచిత్తంతో ఆమెనే పరికిస్తూ కూర్చున్నాడు వెంకటరత్నం.

ఆమె నడకలోని నిదానమూ, ఆమె ముఖంలోని అమాయకత్వమూ, ఆమె బట్టలు ధరించిన తీరులో ప్రస్ఫుటమవుతూన్న నిండుదనమూ, ఆమె కళ్ళల్లోని నిర్మలతా, పెదవులు విడలీ విడలకుండా నవ్వే ఆమె నవ్వులోని ముగ్ధత్వమూ అతనిని పదేపదే ఆకర్షించుతున్నాయి.

అయస్కాంతం ఇనుమును లాగినట్లుగా, పేరు కూడా తెలియని ఈ అపరిచిత వ్యక్తి తన్నెంతగా ఆకర్షించుతోందీ!

ఆమె గొప్ప అందగత్తె కాకపోవచ్చు! కాని, ఆమెలోని ఏ అద్భుతశక్తోగానీ, అతనిని అమితంగా ఆకర్షిస్తున్నాది.

'గుంటూరు వెళ్ళాల్సిన తను గుంటూరూ వెళ్ళలేదు; పోనీ – నూజెళ్ళలోనూ దిగలేదు. అటూ ఇటూ కాకుండా – ఇక్కడికి రావటం – కేవలం ఈ 'స్వప్న సుందరి' కోసమేనేమో!'

'స్వప్న సుందరా?'

'ఏమో!'

తానెప్పుడూ ఇలా ఒక లలనామణి కోసంగా కలలు కనలేదు. అసలు – తన జీవితంలోకి ఒక స్త్రీని ఆహ్వానిస్తాడని కూడా అతను అనుకోలేదు.

జీవితంలో ఒక స్త్రీతోడు కావాలని తెలుసుగానీ, దానికోసం అతనెప్పుడూ కలలు కంటూ కూర్చోలేదు.

జరిగిన కథ – 2 రాఘవయ్య, నాగరత్నం దంపతులకు తార, సరళ – రామారావ్, రామ్మోహన్, చంద్రం సంతానం. అందరిలోకీ పెద్దది, అందం, వినయవిధేయతలు కల 'తార' అంటే రాఘవయ్యగారికి ప్రాణం. సరళ బడక్కస్తురాలు, పైగా గడుసు స్వభావం కలది. రామారావ్ అదో తరహా మనిషి! మోహన్, చంద్రాలకు ఇంకా బాల్యావస్థ వీడలేదు చిన్నప్పట్నుంచీ పెంచి పెద్దచేసి, చదువు చెప్పిస్తున్న తమ్ముడు ప్రసాద్‌కు తార నిచ్చి పెళ్ళి చేయాలని నిశ్చయించుకొంటుంది నాగరత్నం. రాఘవయ్య కూడా కాదనలేదు. కానీ ప్రసాద్ పరుశురామయ్య పెద్దకూతురును చేసుకొంటానని చెప్పగా ఏడ్పు అతన్ని బయటకు గెంటేస్తుంది. ఆ ఇంటి అప్పుడు మునసబు మామయ్య తారకు ఓ సంబంధం చూస్తుంటాడు. ఆ సంబంధం తాలూకూ కుర్రాడు వెంకట్రావ్ తార వయసును ఆకర్షించలేకపోతాడు. తండ్రి అనుమతితో తార ప్రసాద్ పెళ్ళికి వెళ్తుంది. పరశురామయ్య తమ్ముడు శ్రీనివాసరావ్ అప్పటికే బాగా ప్రచారంలో వున్న కమ్యూనిస్టు పార్టీలో తిరుగుతుంటాడు. అతనికి గురువు లాంటివాడు వెంకటరత్నం. యువకుడైనా ఆ పార్టీ ప్రముఖులలో ఒకడుగా పేరు తెచ్చుకుంటాడు. శ్రీనివాసరావ్‌తో కలసి ప్రసాద్ పెళ్ళికి వెళ్ళిన వెంకటరత్నం మదిలో 'అనుకోని సంఘటన' ద్వారా ముద్రవేసుకొంటుంది తార.

అలాంటిది – ఇక్కడ, ఇలా, ఈమె సాక్షాత్కరించి – మనసంతా ఏమోలా చేసేసింది.

'తనకోసం సృష్టించబడిన స్త్రీమూర్తి ఈమే అయ్యుంటుంది' అని మనసు గట్టిగ అరుస్తూన్నట్లుగా చెబుతోంది.

ఈ ఆలోచన రాగానే ఆమెపట్ల ఉన్న కుతూహలం – అభిమానంగా మారసాగింది.

అతనికి తెలియకుండానే అతని కళ్ళల్లో ఆమె పట్ల అనురాగం ప్రవహిస్తున్నాది.

ఆమె ఎవరో తెలుసుకోవాలనీ, ఆమె పేరు వినాలనీ—మహా ఉబలాటపడుతున్నాది, వెంకటరత్నం యొక్క పొంగే వయసు!

శ్రీనివాసరావుని పిల్చి తన మనసులోని మాటను తెలియజేసాడు.

గంభీరంగా నవ్వుకున్నాడు శ్రీనివాసరావు.

వెంకటరత్నం లాంటి యువకులు సాధారణమైన ఆకర్షణలకు లోనుకారనీ, అతి చంచలమైన ప్రవృత్తికి దూరంగా ఉంటారనీ శ్రీనివాసరావుకు తెలుసు! పైగా ఇన్నాళ్ళ స్నేహంలో వెంకటరత్నం వ్యక్తిత్వం ఎలాంటిదో అతను బాగా అర్థం చేసుకున్నాడు కూడానూ!

అందుకే మిత్రుని కుతూహలం 'చిన్నపిల్లల ఉబలాటం' అని సరిపెట్టి కొట్టి పారేయకుండా వదిన దగ్గరకెళ్ళి ఆమె విషయాలు తెలుసుకున్నాడు.

ఆమెపేరు 'తార' అని తెలుసుకొన్న వెంకటరత్నం మనస్సు లయతప్పింది.

'ఎంత అద్భుతమైన పేరు!'

అపురూపమయిన ఆమె రూపానికి సరి అయిన పేరు.

నిజంగానే ఆమె ఒక తార!

తారలాగే నా మనసుని ఆకర్షించు తున్నాది.

నా జీవితాకాశంలో ఆమె నిజంగానే ఒక నక్షత్రమై నిలవాలి!

ఆహ్లాదాన్ని పంచిపెట్టే ఆమె చిరునవ్వు స్వంతం కావాలి!

తార!

తార!!

అతి మధురంగా, అతి సున్నితంగా – అప్రయత్నంగా ఆ పేరుని పదేపదే పలుమార్లు తనలో తానే ఉచ్ఛరించుకున్నాడు వెంకటరత్నం.

అన్నార్తుల ఆక్రందనలూ, ధన మదాంధుల అక్రమాలూ తప్ప మరొకటి తెలియని అతని మనసులో తార ఎంత బలంగా నాటుకుపోయిందీ!

దీనినే కాబోలు 'ఘటన' అంటారు.

* * *

పెళ్ళి అవ్వగానే 'వెళ్ళిపోతాను' అన్నది తార కాని, అమ్మమ్మ ఒప్పుకోలేదు.

"మీ అమ్మ ఎలాగూ రాలేదు. వచ్చినదానివి నువ్వుకూడా వ్రతానికి లేకుండా వెళ్ళిపోతే ఎలా?" అని కోప్పడింది. ఆ కోప్పడటంలో 'అందరిలోనూ నన్ను చులకన చెయ్యకే' అనే అభ్యర్థన కూడా విన్పించిన తార బేలగా చూసింది.

పాలేరుతో "అమ్మాయిగార్ని తర్వాత పంపిస్తానని చెప్పరా, నువ్వెళ్ళిపో" అంది

''అయితే, బండిఎపుడు తెమ్మంటారమ్మా?'' అని అడుగుతూన్న వాడిని నాలుగు తిట్టింది.

''ఏరా! మాకేం బళ్ళు లేవనుకున్నావా! పంపటం మాకు తెలీదనుకున్నావా! నా యిష్ట మొచ్చినప్పుడు నేను పంపుతానుగానీ, నువ్వెళ్ళు! నువ్వేమీ బండి తేనవసరం లేదు!''

''అమ్మకు కోపమొస్తుందేమో అమ్మమ్మా! పైగా తనొక్కర్తీ పనిచేసుకోలేదు కూడానూ.'' భయంభయంగానే అన్నది తార.

''ఎందుకే కోపం! పెళ్ళికి ఇంటికొచ్చి పెళ్ళివా రాకపోయిందని నాకూ వచ్చింది కోపం! నాక్కోపం వస్తుందని మీ అమ్మ భయబడిందా! మీ అమ్మ నా కడుపున పుట్టిందేనే! ఆ—! పనిచేసుకోలేదట...పని! ఏమిటే అంతచేసుకోలేని పని! పై పనంతా జీతగాళ్ళు చేసిపోతే కూడా కూరా వండుకోవటం కూడా ఒక పనే!? అది కూడా చేసికోలేదూ! మా రోజుల్లో వడ్లు కూడా దంచుకునేవాళ్ళం! ఈ నాటికీ ఇంటెడు చాకిరీ, నా ఒక్క చేతిమీదుగానే జరుగుతున్నాది! అయినా—రేపు నువ్వు పెళ్ళి చేసుకుని అత్తారింటికి వెళ్తే—అపుడు చేసుకోదా!''

ప్రసాద్ వి బట్టలు మడతలువేసి సర్దుతూ కోప్పడుతూన్న అమ్మమ్మను చూస్తే భయంగానూ ఉన్నది; ఆమె సాధింపు వింటూంటే నవ్వుగానూ ఉన్నది.

''అదికాదు అమ్మమ్మా...'' ఏదో చెప్ప బోయిన తార ఆ గదిలోనికి ఎవరో రావటంతో చటుక్కున మాటలాపేసింది.

''అదీలేదు, ఇదీలేదు కానీ, చూడూ—ఇవిగో, ఈ వెండిగ్లాసులూ ఆ సామానూ అదీ అంతా ఈ బుట్టలోకి సర్దేసెయ్యి. అదిగో—ఆ ప్లేటులో జాకెట్టుముక్కలున్నాయి! వాటిపైన తమలపాకులు, వక్కలు, అరటిపండ్లుపెట్టి సిద్ధంగా ఉంచు. మనం విడిదివారికి ఇవ్వాలి'' అవీ ఇవీ సర్దుతూ హడావుడిగా చెప్పింది.

'ఇంకో అరగంటకు నుంచి ఘడియలు ప్రవేశిస్తాయి; బయలుదేరుదాం' అనుకుంటున్నారు.

తూర్పునుండి మెల్లిమెల్లిగా వెలుతురు ప్రవేశిస్తున్నది.

నిన్న సాయంత్రం నుండి హుషారుగా తిరిగిన వాళ్ళంతా అక్కడక్కడా నీరసంగా కూర్చుండి పోయారు. పని అలసటకంటె కూడా నిద్రలేమి అందరి ముఖాల్లోనూ స్పష్టంగా కన్పిస్తున్నది. పాపం — పెళ్ళికూతురు కూడా గోడకానుక్కూర్చుని కునికిపాట్లు పడుతున్నది.

విడిది ఇల్లంతా పసుపు వాసనతోనూ, పచ్చి మామిడాకుల వాసనతోనూ, రకరకాల తీపి పదార్థాల వాసనలతోనూ, బాగా పండిన మామిడిపండ్ల వాసన తోనూ నిండి — అన్నీ కలగా పులగంగా కలిసి మొహం మొత్తించేస్తున్నది.

నిద్రలేకపోవటమూ, పని అలసటా, భరించలేని ఆ వాసనా — తార ఆ గదిలో ఉండలేక విసుగ్గా బయటకు రాబోయి, చటుక్కున ఆగిపోయింది.

బయట — స్తంభానికి కాస్త అవతలగా పెళ్ళికూతురి తల్లి అమ్మమ్మతో ఏమో చెబుతోంది ఆమె ప్రక్కన... రాత్రి తనను పట్టుకొన్నతను ఉన్నాడు. కొంచెం అవతలగా ప్రసాద్, మరో యువకుడూ మాట్లాడుకుంటున్నారు. ప్రసాద్ తో మాట్లాడుతూన్న యువకుడు అమ్మమ్మ దగ్గరకు వచ్చి 'అతణ్ని' పిలుస్తున్నాడు.

'అతడు' అమ్మమ్మకు నమస్కారం పెట్టి వెళ్ళిపోతున్నాడు.

వెనుకనుంచి అతను ఎంత బాగున్నాడు. పొడవైన అతని విగ్రహం అలా మెల్లిగా కదలు



తూంటే – ఆ నడకలోని తీవీ, గంభీరం తారను ముగ్ధురాల్ని చేసాయి.

* * *

ఇష్టం లేనట్లు సణుగుతూనే ఉండీ, ఉండీ—అటుపోతూ ఒక మాటగా, ఇటుపోతూ ఒకమాటగా తమ్ముడి పెళ్ళి కబుర్లు అడుగు తూనే ఉన్నది నాగరత్నమ్మ.

ఆ కబుర్లు తల్లికి చెబుతూంటే మధ్య మధ్యలో మ బొమ్మ కళ్ళముందర నవ్వుతూ ప్రత్యక్షమై ఆమెను వివశురాలిని చేస్తున్నాది.

ఎంతగా వద్దని వారించినా మనసు అతని ప్రక్కన వెంకట్రావుని ఉంచి పోల్చిపోల్చి చూస్తున్నాది. ఈ పరిస్థితి మరీ దుర్భరంగా ఉన్నాది తారకు. అసలే ఆమెకు వెంకట్రావు సంబంధం ఇష్టంలేదు. ఇంక 'అతని'తో పోల్చటం – ఆమె మనసు కొలిమిలో కాలుతూన్న ఇనుప ముక్కలాగ ఉన్నాది. భరించలేనంత వ్యాధి పీడితురాలివలె నీరసించి పోతున్నాది.

మునుపటి హుషారుగానీ, చురుకుదనంగానీ ఏమీ లేకుండా – ఏదో మందకొడిగా ఉంటూన్న కుమార్తె ప్రవర్తనను మొదటగా గమనించింది రాఘవయ్యగారే! కాని, దానికి కారణమేమిటో ఊహించలేక పోయారు.

ఇపుడు పార్వతమ్మ పెద్దమ్మగానీ, తులశమ్మ పిన్నిగానీ వెంకట్రావుని ఉద్దేశించి 'మీ ఆయన' అని అంటే తారకు ఒళ్ళంతా కంపరంగా ఉంటున్నాది. ఆ ఊహకూడా భరించలేనంత వెగటు పుట్టిస్తోంది! దానికి కారణం ఏమిటో తారకూ తెలియటంలేదు. నాన్న మెచ్చుకునే మంచితనం ఉన్నాది! అమ్మకు నచ్చే డబ్బు ఉన్నాది! కాని, కాని – ఎందుకో అతని రూపం తనకుమాత్రం నచ్చటంలేదు! మనసుని ఎంతగా సరిపెట్టుకుందా మని ప్రయత్నించినా సాధ్యం కావటంలేదు. 'అతడి'ని చూసిన కళ్ళకు వెంకట్రావు రూపం మరీ వికృతంగా కనిపిస్తున్నాది.

సరళకు అనుకున్న సంబంధం తాలూకూ వాళ్ళ ఒత్తిడి ఎక్కువవు తున్నాది! రాఘవయ్యగారు రెండు పెళ్ళిళ్ళూ ఒకేసారి చేసేయాలని ఆరాట పడుతున్నారు.

ఇంకో పదిరోజుల్లో పసుపుకుంకాలు పెట్టుకుని, లగ్నపత్రిక వ్రాసుకోవటానికి రెండువైపుల సంబంధీకులూ వస్తున్నారు.

నాగరత్నమ్మకు ఊపిరి సలపనంత హడావుడి! ఇంట్లో జరుగుతూన్న తొలి శుభకార్యం! లగ్న పత్రికలో ఏంపంపితే బాగుంటుందో అని తోడి కోడళ్ళను సలహా అడిగింది! మిఠాయి ఉండలు, కారంబూంది చేయించుదాం అనుకున్నారు.

సామాన్యంగా ఆ రోజుల్లో అందరిళ్ళలోనూ అదొక ఆనవాయితీగా లగ్నపత్రిక అనగానే లడ్లూ, బూందీ, అరటిపండ్లూ ఉండేవి వీటిని ఊరిలో అందరిళ్ళకూ పంచిపెట్టుకునేవారు. ఇవి కాకుండా 'ఇంట్లోకి' అని ప్రత్యేకంగా మరో రెండు రకాల తీపి వస్తువులుచేసి పంపేవారు. రాఘవయ్యగారు ఆ పద్ధతికి ఒప్పుకోలేదు. అన్నిరకాలూ ఎక్కు వెక్కువేచేసి పంపమన్నారు! రెండు వైపులవారికీ

తార

నిముంగా, ఘనంగా చేయాలని కూడా అన్నారు.

ఆ రోజుకు ఊరిలో ముఖ్యులనుకునే వాళ్ళకూ, బంధువులకూ భోజనాలు పెట్టాలని కూడా అనుకున్నారు.

తీసుకురావాల్సిన సామానులు లిస్టు వ్రాసి రామారావుకిచ్చి గుడివాడకు పంపారు.

పాలేర్లు పెరట్లో పొయ్యిలు తవ్వుతున్నారు.

రాఘవయ్యగారు డబ్బు లెక్క చూసుకుంటున్నారు.

బయట జీతగాడు ఎవరితోనో మాట్లాడటం వినిపించి, లేచి వచ్చారు.

"అరే! నువ్వా! రా, రా! ఎక్కడనుండి, ఏమిటి ? ... ఇదిగో, ఇలారా! బలరామయ్య వచ్చాడు చూడూ ... " భార్యను కేకేసారు.

రాఘవయ్యగారికి పిన్నికొడుకు బలరామయ్య. అయినా స్వంత అన్నదమ్ముల్లాగే ఉండేవారు. బలరామయ్యకూడా ముదినేపల్లివారి అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు. అయితే అతను ఇల్లరికం వెళ్ళాడు.

కబుర్లు చెబుతూన్న బలరామయ్య మధ్యలో లోపలకు చూస్తూ పెద్దగా పిలిచాడు – "అమ్మా, తారా!"

"వస్తున్నాను చిన్నాన్నా"

తండ్రి తల్లితో చెప్పటం విని చిన్నాన్నకు కాఫీ కాస్తున్నాది తార. కాఫీని గ్లాసులోపోసి పట్టుకొచ్చింది.

"ఇందిర, రమణ బాగున్నారా చిన్నాన్నా ?"

"ఆఁ–ఆఁ–బాగున్నారు తల్లీ, వస్తామన్నారు! నేనే వద్దు అన్నాను. ఇపుడెందుకులే, రేపు తారక్క పెళ్ళికి వద్దురుగాని అని చెప్పాను" చిన్నాన్న మాటలకు సిగ్గుపడి లోపలకు పారిపోయింది.

"అవునురా, ఆ విషయాలు నీతోచెప్పాలి." అన్నారు రాఘవయ్యగారు.

రాఘవయ్యగారు చెప్పబోయే విషయాలేవో బలరామయ్యకు తెలుసు. అందుకే అన్నగారికి అవకాశం ఇవ్వకుండా తనే అందుకుని గడుసుగా మాట్లాడాడు– "తార నాకు పరాయిదా అన్నయ్యా! ఇపుడు నేను వచ్చింది కూడా అదే పనిమీద!"

"ఆ పనిమేదా ?" ఆశ్చర్యంగా అడిగారు.

"అవును! ఆ పనిమీదే వచ్చాను. ప్రసాద్‌ని అల్లుడిగా చేసుకుంటానేమో అని ఇన్నాళ్ళూ ఊరుకున్నానుగానీ, లేకపోతే ఎపుడో నీకు చెప్పిఉండేవాణ్ణి. నాకు తెలిసిన చాకులాంటి కుర్రాడు ఉన్నాడు! బంగారంలాంటి సంబంధం! మన తార తల్లి అందానికి పోటీ పడదగ్గ అందగాడు! బి. ఏ. చదువుతున్నాడు! ఒక్కడే కొడుకు! వెనుక ఆస్తి పాస్తులు దండిగా ఉన్నాయి! పరువూ ప్రతిష్ఠలు గల వంశం! మంచీ, మర్యాదా తెలిసిన కుటుంబం! అలాటివ్యక్తి అల్లుడుగా దొరకటం నిజంగా మా వదిన అదృష్టం అనుకో."

బలరామయ్య మాటలు వింటూన్న రాఘవయ్య గారూ, నాగరత్నమ్మా శిలా విగ్రహాల్లాగా బిగదీసుకు పోయారు. ముందుగా రాఘవయ్యగారే కాస్త తేరుకున్నారు. ఆయన తమ్ముడితో ఇంట్లో జరుగ



ఆం. ప్ర. ప్రభుత్వం 1978 కి ప్రకటించిన నంది అవార్డులలో ఉత్తమ కథకి అవార్డు పొందిన 'చలి చీమలు' చిత్రం కథా రచయిత శ్రీ మంథా వెంకటరమణారావు. ఆంధ్ర సచిత్ర వార పత్రిక ప్రచురించిన 'కొలువు' నవలకి చిత్రానువాదం 'చ లి చీ మ లు'

బోతూన్న 'శుభకార్యం' గురించి వివరంగా చెప్పారు.

తేలిగ్గా నవ్వేశాడు బలరామయ్య.


"ఏం ఫర్వాలేదు! ఇంకా పసుపు కుంకుమలు పెట్టుకోలేదు! లగ్నపత్రిక వ్రాసుకోలేదు! ఇపుడు మించిపోయిందేమీలేదు! 'మా అమ్మాయికి వేరే సంబంధం చూసుకున్నాము' అని కబురు చేసేయ్యండి."

"అది అంత తేలికట్రా! ఇన్నాళ్ళుగా అనుకుని, ఇంక వారం రోజుల్లో లగ్నపత్రిక వ్రాసుకోబోతూ ఇపుడు 'కాదు' అంటే ఏం బాగుంటుంది! ఏం మర్యాదగా ఉంటుంది!" మతిలేనివాడిలా అన్నారు రాఘవయ్యగారు.

"బాగుంది! చిన్నప్పట్నుంచీ ప్రసాద్‌కే అన్నారు, అనుకున్నారు! అయిందా? ఆపైన ఉన్నవాడు ఎవరికి ఎవరితో వ్రాసి ఉంచుతాడో వాళ్ళతోనే జరుగుతుందిగానీ, మనం అనుకున్నంత మాత్రాన జరిగిపోతుందా! దానికి మొగుడుగా ఆ అబ్బాయి జాతకంలో ముద్రవేసి మరీ ఉన్నది! దానిని తప్పించటానికి మనమేపాటివాళ్ళం! మన చేతిలో ఏమున్నది! అంతా వాడి లీల!" భక్తిగా కళ్ళు మూసుకుని చెంపలు వేసుకున్నాడు.

"కాదురా బలరాముడూ! నీకు తెలియదా! పైగా, ఈ సంబంధాన్ని కుదిర్చిందెవరో తెలుసా! మన మునసబుగారు! ఆయనే ఖాయం చేసారు! ఇపుడు వెళ్ళి ఆ సంబంధం వద్దు అంటే మన మాట, ఆయన పెద్దరికం ఏమైపోతాయిరా! పిల్లవాడు కాస్త రంగు తక్కువ అనే లోటు తప్పించి ఆ సంబంధం కూడా దేనిలోనూ తీసిపోదురా!"

"అది చాలదా అన్నయ్యా, బంగారపు బొమ్మలాటి తారను ఆ నల్లటివాడికిచ్చి ఎందుకు చేయాలి! ఏం? మన అమ్మాయికి కాలు వంకరా, కన్ను వంకరా? గుణం లేదా, కట్నం లేదా? ఏం తక్కువని ఆ అందవికారికిచ్చి చేయటం? నీదేం పోతుంది! ఇవ్వాళ పెళ్ళి చేస్తావు! రేపు



ఇండెంటింగ్ ఏజెంట్లు : ● (ఆంధ్రప్రదేశ్-ఉత్తరం) బాలాజీ టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 3-4-394, టుబాకో బజార్, సికింద్రాబాద్-3. ● (ఆంధ్రప్రదేశ్-కోస్తల్) సంగం టెక్స్‌టైల్ ఏజెన్సీస్, 230, మొదటి అంతస్తు, డి.బి. రోడ్, ఆర్.ఎస్. పురం, కోయంబత్తూరు-2. ఎన్.టి.సి. దుస్తులు అన్ని ఎన్.టి.సి. షోరూములలోను లభ్యమగును.

స్టాక్. - కమ్ - సేల్ డిపో

ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్సు, 3-4-394, టుబాకో బజారు, సికింద్రాబాద్ ఆంధ్రప్రదేశ్

పంపేస్తావు ! బ్రతికినంత కాలం ఆ రూపాన్ని చూడాల్సింది అదిగానీ, మనం కాదుగా. అసలు తారను అడిగావా ? అది ఇష్టపడిందా ? ఈ పెళ్ళికి ఒప్పుకుందా ? ఆ అబ్బాయిని చూసిందా ?'' త్రతంగా, గిబగబా అడిగాడు.

అసలైన ప్రశ్నలు ఇంతసేపటికి అడుగుతూన్న చిన్నాన్నకు మనసులోనే కృతజ్ఞతలు తెల్పుకున్నది తార ! కానీ, మనసులో మరోమూల భయంలాంటిది పట్టుకుంది.

'ఈ వెంకట్రావుని వద్దని చిన్నాన్న ఇంకెవర్ని తీసుకొచ్చారో !'

అలాగ అనుకుంటూన్న తార కళ్ళల్లోకి గబుక్కున 'అతను' వచ్చి చిరునవ్వు నవ్వుతూ నించున్నాడు.

''దానికేం తెలుసు ! చిన్నపిల్ల ! మనం ఏది మంచిదని చెబితే అదే దానికీ మంచి !'' గొణిగి నట్లుగా మెల్లగా అన్నది నాగరత్నమ్మ.

నాగరత్నమ్మకు అసలు ఆలోచించటం చేతకాదు. మనసులోకి వచ్చిన ఊహ బయటకు అనేయటంతప్ప — అది మంచో, చెడో ఆలోచించదు. తనను ఎవరు పొగిడితే వాళ్ళనే మంచి అంటుంది ! ఎవరి దగ్గర ఎక్కువ డబ్బులుంటే వాళ్ళే గొప్ప అంటుంది ! ఆ ప్రకారంగా చూస్తే వెంకట్రావు సంబంధమూ బాగానే ఉంది ! ఇపుడు ఈ బలరామయ్య చెప్పేదీ బాగానే ఉంది ! కాని, కాని... మునసబు మామయ్యకు కోపం తెప్పిస్తే ఎట్లా ! ఆయనెంత గొప్పవాడు ! అలాటి మునసబు మాట వినకపోతే ఏం బాగుంటుంది ?

''ఆఁ— అందానిదేముందిలే ! కొరుక్కు తింటామా !'' తీసిపారేసింది నాగరత్నమ్మ.

''అమ్మమ్మా... అట్లా, అంత తేలిగ్గా తీసిపారేయకొదినా. 'అయినా — ధనవంతుడూ, గుణవంతుడూ, రూపవంతుడూ కోరి వస్తూంటే వద్దనటంలో ఏమయినా అర్థముందా ?''

''కోరి రావటమా ?!'' ఆశ్చర్యంగా అడిగారు రాఘవయ్యగారు.


''అవును ! కావాలని మన అమ్మాయిని వరించి వస్తూన్న అదృష్టం ! ఎక్కడో మన తారతల్లిని చూసాడుట ! ఆ అమ్మాయినే చేసుకుంటానని పట్టుదలగా ఉన్నాడుట.''

''మన తార ఎక్కడికెళ్ళింది, ఎక్కడ చూసాడు ?'' ఆశ్చర్యంగానూ, ఆలోచనగానూ అన్నారు రాఘవయ్యగారు.

* * *

భోజనంచేసి వెళ్ళిపోయాడు బలరామయ్య. వెళ్ళేటపుడు ఈ సంబంధం మాట మరచిపోవద్దనీ, బాగా ఆలోచించమనీ, ఇతడ్నే చేసుకుంటే తార సుఖపడుతుందనీ మరీమరీ చెప్పాడు.

సాయంత్రానికి కూర వండేటందుకు పెరటి లోని వంకాయలు కోస్తూన్న తార దగ్గరకువచ్చి 'వరుడు మరెవరో కాదనీ, ప్రసాద్ పెళ్ళిలో చూసిన 'అతడే' అనీ చెప్పి, మేమెంత చెప్పినా మీ నాన్న



చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

30 పైసలకు 10

* గరిష్ట ధర స్థానిక పన్నులను అనుసరించి

CASVS-259-244 TEL

MAIN DEALER: M/s. M. K. Traders, Sangareddy - 502001.

వినేటట్లులేదు ! ఎలాగో నువ్వే సాధించుకోవాలి!' అని నొక్కి మరీచెప్పి వెళ్ళాడు.

ఆ విషయం తెలిసినప్పట్నుంచీ తార ప్రశాంతమైన మనసులో ఉండటం లేదు.

అమ్మతోటి, నాన్నతోటీ ఎలా చెప్పాలో తెలియటమూ లేదు !

ఇంట్లో పనులు చకచకా జరిగిపోతున్నాయి ! ఇంట్లో హడావుడి పెరుగుతూన్నకొద్దీ తార మనసులోని ఆందోళన కూడా పెరుగుతున్నాది !

తనకీ పెళ్ళి ఇష్టంలేదు అని చెప్పాలని ఎంతగానో రిహార్సల్సు వేసుకుని తండ్రి కెదురుగా వెళ్ళటమవుతుంది. అంతలోనే గొంతుక్కి ఏదో అడ్డం పడినట్టూ, పెదవులు ఎండిపోయినట్టూ గుటకలు మ్రింగుతూ వెనక్కు తిరిగి వచ్చేస్తోంది.

'ఎల్లుండి ప్రొద్దుట పదిగంటల ఇరవై ఆరు నిమిషాలకు మంచి ఘడియలున్నాయట ! ఆ సమయంలో లగ్నపత్రిక వ్రాసుకుందుకు రెండుఊర్ల నుండీ పెద్దలు వస్తున్నారట !'

అది విన్నదగ్గర్నుండి తారకు అరిచేతుల్లో చెమటలు పోస్తున్నాయి ! ఇంక ఇవ్వాళకూడా చెప్పకపోతే ఇహ జీవితమంతా విచారించాల్సి ఉంటుంది. అయినా చేతులారా చేసుకుంటూన్న దానికి బాధ ఎందుకు ? మనసులోని విషయం బయటకు చెప్పుకునే ధైర్యం లేనివాళ్ళకు ఆశలు ఎందుకు ? కోరికలెందుకు ? అవి తీరటంలేదే అని బాధ ఎందుకు ? తనికీ అర్హతలేదు ! అసలు అలాటి పిరికివాళ్ళకు కోరుకున్న విధంగా జీవించటమూ చేతకాదు ! చావటం అంతకన్నా చేతకాదు ! వాళ్ళు మనుష్యులు కారు ! యంత్రాలు !!

సజీవులు కారు ! నిర్జీవులు !!

తారలోని తార తారతో తెగ పోట్లాడుతోంది ! ఆ సమయంలోకూడా తారకు మొహమాటమే !

'ఇతరులను బాధపెట్టకూడదు అనుకునే మనస్తత్వమూ మంచిదే! ఇతరులు ఏమనుకుంటారో అని మొహమాటపడటమూ మంచిదే ! కానీ — నీ లాటి మొహమాటంవల్ల నిండు జీవితమంతా అయిష్టంతో బ్రతుకుతూ, అహర్నిశలూ బాధ పడాల్సి రావటం మాత్రం మెచ్చుకోదగ్గ విషయం కాదు ! హద్దులుమీరిన మంచితనంవల్ల ఎపుడూ దుష్ఫలితాలే ఎదురవుతాయి తప్ప సత్ఫలితాలు కలగవు ! ఇంకా జాప్యం చేయబోకు ! ఇప్పటికే నీ మెతకతనంవల్ల చాలా ఆలస్యం చేసావు ! ఇంక ఏమాత్రం కాలయాపన జరిగినా చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమే అవుతుంది ! వెళ్ళు ! వెళ్ళి నీ మనసులో దాచుకున్నదంతా మీ నాన్నతో చెప్పు ! ఊఁ — వెళ్ళు !' తార అంతరాత్మ ఎన్నో విధాలుగా నచ్చచెబుతోంది ! హెచ్చరిస్తోంది ! దిగజారిపోతూన్న తారకు ధైర్యాన్ని నూరిపోస్తున్నాది!

లగ్నపత్రిక వ్రాసుకున్న తర్వాత పది రోజులకే పెళ్ళి ! ఎక్కువ సమయం లేదు ! అందువల్ల ఇంటికి సున్నం కూడా ముందరే కొట్టించేసారు.

రాఘవయ్యగారు అన్నలతో కూర్చుని శుభలేఖలు ఎవరెవరికి పంపాలో లిస్టు తయారుచేస్తున్నారు.

చాకలి గోడలన్నిటికీ సున్నం కొట్టేసాడు.

తార

గొల్ల సుబ్బమ్మ ఇల్లంతా అలుకుతున్నాది. చంద్రం, మోహన్ కలిసి తలుపులమీదా, కిటికీలమీదా పడిన సున్నంచుక్కలు తుడుస్తున్నారు. రామారావు రంగులు వేస్తున్నాడు.

నాగరత్నమ్మ సహాయం చేయటానికి వచ్చిన ఆడంగులతో కలిసి మినపసున్ని విసురుతున్నాది. మరికొంతమంది అప్పడాలు వత్తుతున్నారు.

వెన్న పొయ్యిమీద పెట్టి ఎదురుగా కూర్చున్నాది తార. వెన్న కరుగుతూంటే తార మనసుకూడా కాగుతున్నాది. 'అత్త' తిట్టిన తిట్లన్నీ పునరావృత మవుతున్నాయి ! 'మామ' పెట్టిన చీవాట్లను గుర్తు చేసుకుంటూ అనుకున్నది — 'ఇవ్వాళ ఏమయినాసరే చెప్పేసెయ్యాలి. కానీ... ఎపుడు చెప్పాలి ? ఇపుడు చెబితే... ఇంటినిండా జనం ఉన్నారు. అమ్మో ! ఇంకేమయినా ఉందా ! ఊరంత టముకు వేసుకున్నట్లే ! సాయంత్రం అందరూ ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయాక చెప్పాలి !'

సాయంత్రం అయింది.

అందరూ వెళ్ళిపోయారు. చంద్రం, మోహన్, ఆటలకు వెళ్ళారు. రామారావు ఇంకా రంగులు వేస్తూనే ఉన్నాడు. సరళ అప్పడాలు లెక్క పెడు తున్నాది ! రాఘవయ్యగారూ, నాగరత్నమ్మా కలిసి భోజనాలకు ఎవరెవర్ని పిలవాలో లెక్కలు వేసు కుంటున్నారు. పాలేర్లు గేదెలకు గడ్డివేసి, వాకిళ్ళల్లో నీళ్ళు చల్లారు.

రాత్రికి వంట పూర్తి చేసింది తార ! పయటకొంగుకు చేతులు తుడుచుకుంటూ ముందర గదిలోకి తొంగిచూసింది. రామారావు చివరి కిటికీకి రంగు వేస్తున్నాడు.

"నాన్న ఏరి రామూ ?"

"బయట ఉన్నారక్కా. ఏంకావాలి"

"ఏంలేదులే ! ఇంకా అవలేదా, నీపని !"

"అయిపోయిందక్కా. ఇదే ఆఖరు. చువ్వలకు వేసిన తెల్లరంగు బాగా మెరుస్తున్నాదా ?"

"ఏం ? బాగానే ఉందే !"

"గుమ్మాలకు పసుపురంగు మీద ఎర్రబొట్టు నువ్వు పెడతావా ?"

"ఊఁ—పెడతానులే. ఆనక ముగ్గులేయాలిగా. అపుడు పెడతాను."

పని పూర్తిచేసి వెనక్కు తిరిగిన రామారావు తార ముఖంలోకి పరీక్షగా చూస్తూ అడిగాడు "ఒంట్లో బాగుండలేదా అక్కా ?"

"అబ్బే ! ఏం లేదురా. బాగానే ఉన్నానే !" తడబడుతున్నట్లుగా అన్నది.

అంతకన్నా ఎక్కువ మాట్లాడే అలవాటులేదు రామారావుకు. చేతులు కడుక్కునేందుకు బయటకు వెళ్ళిపోయాడు.

బయట గిడపలోకి వెళ్ళింది తార.

తలెత్తి చూసింది నాగరత్నం.

"దీపం పెట్టావా ?"

"ఉహూఁ—" అంటూనే చటుక్కున వెనక్కు తిరిగింది తార. గబగబా రెండు హరికేన్ లాంతర్లూ, మరో రెండు చిమ్నీలూ వెలిగించింది. ఒక లాంతరుతెచ్చి ముందరంగదిలో వంకెకు తగిలించింది రెండో లాంతరు తీసుకెళ్ళి వరండాలో బల్లమీద పెట్టింది. ఒక చిమ్నీని తీసుకెళ్ళి దేవుడి ముందుపెట్టి, మరో చిమ్నీ వంటగదిలో పెట్టింది

మళ్ళీ బయటకొచ్చి నిలబడింది. ఒకసారి తలెత్తి కూతురి ముఖంలోకి చూసి, మళ్ళీ తల వంచుకుని తనపనిలో మునిగిపోయారు రాఘవయ్య గారు. రెండు, మూడు, నాలుగు... ఏడు... తొమ్మిది — పదినిమిషాలు జరిగిపోయాయి.

"నాన్నా" మెల్లిగా పిల్చింది తార. అసలా పిలుపు ఆయన చెవులకు చేరిందో, లేదోకూడా అనుమానమే ! కాని, తార ఏదో అన్నట్లుగా మాత్రం అనిపించిందాయనకు.

తలెత్తి 'ఏమిటి ?' అన్నట్లుగ చూసారు.

నోరు తెరచింది తార.

ఏం చెప్పేదో, ఏమోగానీ సరిగ్గా అదే సమయంలో కంసాలి గోవిందస్వామి గేటు తెరచుకుని లోపలకు వచ్చాడు.

"రావయ్యా... రా రా ! నీ మాటే అనుకుంటున్నాను."

"అమ్మాయిగారూ, కాస్త మంచి తీర్థం ఇప్పిస్తారా ?" వినయంగా అడిగాడు.

లోపలకు వెళ్ళింది తార.

గోవిందస్వామి మాట వినపడుతూనే గబుక్కున పరుగెత్తుకొచ్చింది సరళ.

మంచినీళ్ళ చెంబునూ, గాజుగ్లాసునూ గోవిందస్వామి ప్రక్కగా పెట్టింది తార.

లోపలకు వెళ్ళిపోతూన్న తారను వెనక్కు పిలిచాడు కంసాలి. "అమ్మాయిగారూ, మీ గాజులు చూసుకోండి. చూసినవాళ్ళంతా చాలా బాగున్నాయని తెగమెచ్చుకున్నారు."

నవ్వింది తార. "మీ రెపుడూ అలాగే చెబుతారులే. ఉండండి, ఇపుడే వస్తాను. వెనక వైపున తలుపులన్నీ తీసి ఉన్నాయి, వేసేసి వస్తాను."

తార మళ్ళీ వచ్చేసరికి సరళ తన వస్తువులన్నీ తీసి పరీక్ష చేసుకుంటోంది

"ఆ రెండో లాంతరుకూడా ఇలా తీసుకురా."

కంసాలి గోవిందస్వామిని పంపేసరికి ఏడు గంటలయిపోయింది.

చంద్రానికీ, మోహన్‌కూ అన్నం పెట్టింది తార. రామారావు కూడా కాళ్ళు కడుక్కొచ్చి పీట వాల్చుకున్నాడు.

"నాక్కూడా పెట్టక్కా. ఆకలేస్తున్నాది."

'ఇహ ఇంతే ! ఈ పనులన్నీ తెమిలేసరికి రాత్రయిపోతుంది. అందరూ నిద్రపోవటం! ఆలోపున తెల్లారిపోతుంది ! మళ్ళీ పనులు మొదలవుతాయి ! ఈ లోపున పెళ్ళివారు రావటమూ అవుతుంది ! పెళ్ళీ అవుతుంది ! ఛీ, ఛీ ! తనకసలు బుద్ధిలేదు చిన్నాన్న నచ్చివెళ్ళి ఎన్నిరోజులయింది? ఇన్నాళ్ళూ నిద్రపోతున్నాదా ! అసలు — ఇంతభయం దేనికి ! తనేం తప్పు చేస్తున్నాదా ? ఉహూఁ — ఏమయినా సరే — ఇవ్వాళే, ఇపుడే చెప్పేసెయ్యాలి !'

(ఇంకా వుంది)

నిధానంగా ఐదు నిమిషాలు ఆలోచించండి

నా కుమారుడు యేమవుతాడు? నా కుమార్తె భవిష్యత్తు యేమవుతుంది? వారి భవిష్యత్తునకు సంబంధించిన ప్రతి పథకం డబ్బుతో కూడినపని. పెద్ద పెద్ద మొత్తాల్లో డబ్బు కావాల్సి వుంటుంది!

మా మూడు లాభాల - యేక పథకంక్రింద 5 యేండ్ల కాలం మాత్రమే డబ్బు పొదుపు చేశారంటే, మీరు మీ బిడ్డల ఉన్నత విద్యలకు తగిన యేర్పాటు చేయగలరు మరియు వారు తమ జీవితాన్ని చక్కగా ప్రారంభించుటకు కూడా సహాయపడగలరు.

మూడు-అంచెల పథకం

1 వ చర్య

క్యుములేటివ్ డిపాజిట్

మీ బిడ్డ మొదటి పుట్టినదినమున వాని పేరుమీద ప్రతినెలా రు. 100/- పొదుపు చేయునట్లు 60 నెలల కాలం సిండికేట్ బ్యాంక్‌నందు క్యుములేటివ్ డిపాజిట్ ప్రారంభించండి. మీ బిడ్డకు ఆరు యేండ్లు వయస్సు వచ్చునప్పటికి యీ క్యుములేటివ్ డిపాజిట్ రు. 7791/-కి పెరిగి వుంటుంది.



క్యుములేటివ్ డిపాజిట్


నెలకు రు. 100/- వంతున చెల్లించినపుడు

నిర్ణీత కాలం	చెల్లించిన మొత్తం	ఫలితపు విలువ
12 నెలలు	రు. 1200	రు. 1250-00
36 నెలలు	రు. 3600	రు. 4208-00
48 నెలలు	రు. 4800	రు. 5911-00
60 నెలలు	రు. 6000	రు. 7791-00

2 వ చర్య

ప్రగతి రొఖ్ఖపు సర్టిఫికేట్

పై సొమ్మునుండి రు. 7440/- లను సిండికేట్ బ్యాంక్ ప్రగతి రొఖ్ఖపు సర్టిఫికేట్ క్రింద 120 నెలల కాలమునకు మీ బిడ్డ పేరుమీద తిరిగి పెట్టుబడి పెట్టండి. మీ కుమారునికి/కుమార్తెకు 16 యేండ్ల వయస్సు వచ్చునప్పటికి యీ సర్టిఫికేట్ విలువ రు. 20,000 కాగలదు.




ప్రగతి రొఖ్ఖపు సర్టిఫికేట్

డిపాజిట్ మొత్తం	కాలం	ప్రగతి రొఖ్ఖపు సర్టిఫికేట్ విలువ
రు. 372-00	120 నెలలు	రు. 1,000
రు. 7440-00	120 నెలలు	రు. 20,000
రు. 610-00	60 నెలలు	రు. 1,000
రు. 6100-00	60 నెలలు	రు. 10,000

3 వ చర్య

సోషల్ సెక్యూరిటీ డిపాజిట్

ఈ రు. 20,000 సొమ్మును మీరు మరొకమారు సోషల్ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద సిండికేట్ బ్యాంక్‌నందు 60 నెలల కాలం పెట్టుబడి పెట్టవచ్చు. ప్రతినెల వడ్డీ రాబడి క్రింద, మీ బిడ్డలకు రు. 165/- వారి స్వంత ఖర్చులకు వాడుకొనుటకై వస్తూంటుంది. వారికి 21 యేండ్ల వయస్సు రాగానే తమ జీవితాన్ని వారు చక్కగా ప్రారంభించుటకు వీలుగా రు. 20,000 సొమ్ము కూడా సిద్ధంగా వుంటుంది.



సోషల్ సెక్యూరిటీ డిపాజిట్

డిపాజిట్ మొత్తం	కాలం	ప్రతినెల రాబడి
రు. 5,000	60 నెలలు	రు. 41 32
రు. 10,000	60 నెలలు	రు. 82.64
రు. 20,000	60 నెలలు	రు. 165 28

మీరు యే నెలకు ఆ నెల పొదుపు చేసేవారైతే మీకు యీ మూడు అంచెల పథకం లాభకరమైంది. మీరు పెద్ద మొత్తాలలో పొదుపు చేసేవారైతే మీరు 2 వ పద్ధతిగాని 3 వ పద్ధతిగాని యెన్నుకొని విదేశాలకు వెళ్ళాలని, స్వంత బండి వుండాలని, స్వంత యిల్లు వుండాలని మీకు చిరకాలంగా వున్న కోర్కెలను తీర్చుకోవచ్చు.

ఇది నిజంగా తెలివైన పద్ధతిగదూ?

5 యేండ్ల కాలం చేయు పొదుపు మీ బిడ్డల భవిష్యత్తుకు అనుకూలంగా యెంతో సహాయం చేస్తుంది.

సిండికేట్ బ్యాంక్

ప్రజల క్షేమాన్ని కోరు బ్యాంక్

maa SB 180



నా ప్రపంచం వికసించింది ...దాన్ని పెంచి పోషిస్తోంది జై కిసాన్

జైకిసాన్ మీ పంటలను పెంచి పోషిస్తుంది, మీ కలల్ని నిజమని నిరూపిస్తుంది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గల జైకిసాన్ శక్తివంతమైన ఎరువులు భూమిలో వెంటనే కరిగి మీ పంటలకు అపారమైన శక్తినీ, తక్షణమైన పెరుగుదలనూ చేకూరుస్తాయి. మీ పైర్లతోపాటే మీ భాగ్యంకూడా వికసిస్తుంది ...మీకు హెచ్చు దిగుబడినీ, దాంతోపాటు హెచ్చు సంపదనూ ఇస్తుంది జైకిసాన్. గుర్తుంచుకోండి, ప్రతి పంటకు, ప్రతి భూమికి అవసరానికి తగిన పాళ్లలో వేయడానికి జైకిసాన్ ఎరువు ఉంది. జైకిసాన్ ఎరువుల విస్తృతమైన శ్రేణిలోంచి మీరు మీకు కావలసినదాన్ని ఎంచుకోవచ్చు.

లింటాస్-ZUA.90-203A TL

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని అతి తెల్లటిది, అతి స్వచ్ఛమైనది, అతి శక్తివంతమైనది. దీనిలో బైయూరెట్ పాలు అతి తక్కువ (0.5% కంటే తక్కువ). అంచేత ఆకుల మీద పిచికారి చేయడానికి సురక్షితమైనది. అన్ని పంటలకూ భూమిమీద పై చల్లుగా అనువైన ఎరువు.

జై కిసాన్ యూరంఫాస్ 28:28:0 అత్యధికంగా నత్రజనీ, ఫాస్ఫేటూ సమానమైన పాళ్లలో గల శక్తివంతమైన ఎరువు. దాదాపు పూర్తిగా నీటిలో కరుగుతుంది. దీనిలోని రెండు పోషక పదార్థాలూ కూడా ఒకే సమయంలో భూమిలో కరిగి పెరుగుతున్న పంటకు అందుబాటులో ఉంటాయి.

జై కిసాన్ సంపూర్ణ 19:19:19 అతి చిక్కనైన కాంప్లెక్స్ ఎరువు. దీనిలో నత్రజని ఫాస్ఫేటు, పొటాష్‌లు సమానమైన పాళ్లలో ఉన్నాయి. దాదాపు పూర్తిగా నీటిలో కరిగే ఈ ఎరువులో 57% పోషక పదార్థాలున్నాయి. అవన్నీ ఒకే సమయంలో భూమిలో కరిగి పంట వాటిని సులభంగా గ్రహించడానికి వీలు పడుతుంది. పొటాష్ లోపం గల భూములకు జైకిసాన్ సంపూర్ణ ప్రత్యేకించి లాభదాయకమైనది.

జైకిసాన్ యూరంఫాస్, సంపూర్ణ ముఖ్యంగా అధిక దిగుబడి రకపు వరి, చెరకు, కాయగూరలు, పత్తి, జొన్న, గోధుమ మొదలైన పంటలకు బాగా అనువైనవి. అంతేకాదు, కాఫీ, తేయాకు లాంటి తోట పంటలకూ, మామిడి, కమలా, నారింజ, అరటి మొదలైన పండ్ల తోటలకూ కూడా ఎంతో అనువైనవి.

జై కిసాన్ సౌభాగ్య 14:35:14 నత్రజని, పొటాష్‌లు దీనిలో సమానమైన (ఒక్కొక్కటి 14%) పాళ్లలో ఉన్నాయి. పైగా 35% ఫాస్ఫేటు కూడా ఉంది—అంటే మొత్తం 63% పోషక పదార్థాలు ఉన్నాయన్నమాట. ఫాస్ఫేటు హెచ్చుగా ఉండటం వల్ల జైకిసాన్ సౌభాగ్య ముఖ్యంగా వేరుశనగ ఇతర నూనె గింజల పంటలకూ, పప్పు దినుసుల పంటలకూ బాగా అనువైనది. దుంపజాతి పంటలైన బంగాళాదుంప (ఆలుగడ్డ), పసుపు, కందమూలం, ఉల్లి మొదలైనవాటికి కూడా ఎంతో మంచిది. చెరకు, పత్తి పంటలకూ, ఏలకులు మొదలైన తోట పంటలకూ కూడా ఉపయోగకరమైనది.

జై కిసాన్ డయంఫాస్ 18:46:0 డయంఫాస్ 18:46:0 లో 18% నత్రజని, 46% ఫాస్ఫేటు ఉన్నాయి. అత్యధికంగా పాళ్లు కలిగిన కాంప్లెక్స్ ఎరువు అయినందువల్ల తక్కువ పరిమాణంలో వేస్తే చాలు. అంచేత ఖర్చుకూడా చాలా తక్కువ. ఈ ఎరువు ప్రత్యేకించి, హెచ్చుగా ఫాస్ఫేట్ కావలసిన పంటలకు అంటే వేరుశనగ, పప్పు దినుసులు, నూనె గింజలు మొదలైన వాటికీ, పసుపులాంటి దుంపజాతి పంటలకూ అనువైనది. చెరకు, పత్తి పంటలకు కూడా మంచిది.

జై కిసాన్ ఎరువులు-అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ



జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: కర్నూలు, సికింద్రాబాద్, బెంగుళూరు, హుబ్లి, కొంకణ్, నాగపూర్, పూనా.
మీ జైకిసాన్ ఎరువుల్ని జువారి వారి పసుపు పచ్చ దుకాణాల్లో కొనుక్కోండి.





గణపతి నెడుతున్నా, బాబూ సెందాలివ్వండి!





భమిడిపాటి భవానీశర్మ

“శ్రీదేవి” హోటల్ జంక్షన్ కళకళలాడుతోంది. పోయే కార్లు, వచ్చే బస్సులు, జనం హడావుడి, అన్నీ కలిసి ఆ ఊరు సగటు భారతావనికి ప్రతీకగా ఉందని ఋజువు చేస్తున్నాయి. భాద్రపద శుద్ధ పాడ్యమి, “విఘ్నేశ్వర చవితి” ఇంకా నాలుగు రోజులుందన్నమాట !

గణపతి అటూ ఇటూ హడావుడిగా తిరుగుతుంటే, ఎరిగినవాళ్ళు నవ్వుతున్నారు. ఎరగనివాళ్ళు వాడినో వింతపశువుని-చూసినట్టు చూస్తున్నారు. వాడు తమాషాగా “చందా డబ్బా”ని మ్రోగిస్తుంటే తోటివారు చోద్యంగా చూస్తున్నారు.

వాడలా కౌంటర్ ముందుకుపోయి, హోటల్ మేనేజరు శ్రీనివాసరావు వద్ద డబ్బా పెట్టాడు. ‘ఏమిటం’టున్నట్టు చూశాడు శ్రీనివాసరావ్.

“సెందా బాబూ, ఇనాయకుణ్ణెట్టటానికి.” బదులిచ్చాడు గణపతి.

“ఇంకా నాలుగు రోజులుందికదరా, ఎందుకు గాభరా ?” చికాకుగా అన్నాడు శ్రీనివాసరావు.

“లేదుబాబూ, ఇనాయకుణ్ణి చేపించడానికి ఎడ్వాన్సివ్వాలి,, రంగు కాగితాలు కొనాల, సున్నం కొనాల. ఇంకా...” చెప్పబోతున్న గణపతిని మధ్యలోనే ఆపి, నవ్వుతూ,

“ఊఁ దండకం వర్ణించావులేఁ ని, ఇంద అఘోరించు” అంటూ రూపాయి నోటు డబ్బీలో వేశాడు.

ఆనందంగా గెంతుతూ వెళ్ళిపోయాడు గణపతి.

* * *

సాయంకాలం మూడుంపావు అవ్వస్తోంది. చవితికి ముందు ‘సిరివాన’ కురుస్తుందని పెద్దలంటారు. అదెంత నిజమో తెలియదుగాని, ఆ రోజు మాత్రం రెండుగంటల నుంచీ ‘అటు జల్లూకాదు, ఇటు కుంభవృష్టికాదు’ అన్నట్టు వాన కురుస్తోంది. సుభద్ర ఆ వానలో తడుస్తూనే హడావుడిగా తిరుగుతోంది. కొడుకు రామ్మూర్తి తెలుగువాచకాన్ని వల్లె వేస్తున్నాడు. భర్త అవధాన్లు వీధి వసారాలో, హాయిగా కూర్చున్నారు మఠం వేసికొని.


జల్లు కొంచెం తెరిపినిచ్చింది. “శంకరంగామోసు” ముసుగువేసికొని వెళుతున్న యువకుణ్ణి చూసి అనుకున్నారు అవధాన్లు. “ఒరే ! శంకరం. ఇటురా వోమారు” అంటూ కేకవేశారు.

శంకరం వెనుదిరిగాడు. మనసులో విసుక్కుంటూనే “ఏం ? బాబాయ్‌గారూ !” అంటూ పలకరించాడు

“ఏంలేదురా ! మొన్న రావుడికి వచ్చినంత చేసింది, ఎరుగుదువుకదా !” అని తన సహజ ధోరణిలో ప్రారంభించారు అవధాన్లు. ఆయనలోని ప్రత్యేకత అదే ! ఎదుటివాడు ఎలాంటివాడయినా సరే, ఆయన వాగ్ధాటికి “మంత్రబద్ధ సర్పం” అవక తప్పదుమరి !

“అవునట ! నేను జలుమూరు వెళ్ళాను, మా పిన్నిని చూడటానికి. అందుకని నాకు వివరాలు తెలియలేదు. ఇంతకీ జబ్బేమిటి ?” అప్రయత్నంగానే కూర్చొని అడిగాడు శంకరం.

“అబ్బే ! జబ్బేమీ లేదురా, వాడేమో ‘నాన్నా బాలగణపతిని దించుతాను డబ్బులియ్యి’ అన్నాడు. నేనసలే కాస్త దుడుకువాణ్ణి గదా ! ‘వెధవా ! వేలెడంతలేవు నీకు వేషాలేమిటి, తిన్నగా పడుండు,’ అని కసిరేశాను. సరి ! ఆ రాత్రే, ఒక్కసారి, నూటఅయిదుకి పెరిగిపోయింది ఉష్ణం. సరి, పలవరింతలు ! అబ్బబ్బ, తినేశాడా రాత్రంతా. అప్పుడు మ్రొక్కుకున్నాను ‘వినాయకుణ్ణి దించుతాను, అపరాధాన్ని మన్నించుమ’ని. అందుకు మన వీధిలో ఎక్కడ బావుంటుందో ఏర్పాటు చెయ్యి” అని చెప్పారు అవధాన్లు.


దేశమంతటా నాగరిక యువతులు కోరి
ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల పుష్ప
విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం
చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో
తయారుచేయబడు ఐటెక్స్ తిలకం
చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX

కొంతసేపు దీర్ఘంగా ఆలోచించినపిమ్మట శంకరం స్వరం విప్పి, "బాబాయ్‌గారూ! ఓ పని చేయవాదూ?" అన్నాడు

"ఏమిటిరా, అది?" అన్నారు అవధాన్లుగారు

చెప్పాడు శంకరం

"భేష్! బాగుంది" అంటూ మెచ్చుకోలుగా శంకరాన్ని చూశారు అవధాన్లుగారు

* * *

"ఏదీ, పదింపావలా, పదిన్నర, ఏదీ అరవై, పదిహేనూ అరవై" అంటూ ఆగి, "అమ్మా! ఇయ్యాల దాసుగారు అయిదు రూపాయలేశారే!" అంటూ, గొప్పగా చెప్పాడు గణపతి

పెంటమ్మ ఆశ్చర్యపోయి, "ఎవ్వల్రా, మెచ్చరుబాబే! నిజమ్మేటా?" అని అడిగింది

"ఆఁ నరేటనుకున్నావ్?" అంటూ లెక్క చేయటంలో మునిగిపోయాడు గణపతి

అసలు గణపతికి ఐదవ ఏటినుంచీ చదువూ, భక్తీ రెండూ సమపాళ్ళలో కుదిరాయి. అందుకనే వాడంటే టీచర్లకు అభిమానం. పెంటమ్మ కూడా పెనిమిటి పోయిన దగ్గిరినుండీ, కొడుకే సర్వస్వంగా బ్రతుకుతోంది

వాడు ఏటా, శ్రీరాములునాయుడు వాకిట అగ్రహారంలో — దేవుణ్ణి దించుతాడు. ప్రోగయిన చందానుబట్టి విగ్రహాన్ని కొని యథావిధిగా అవధాన్లుగారిచేత పూజ చేయిస్తాడు. పనిమనిషి కొడుకుగా, గణపతిగాడి 'వినాయకుడి పూజ' డబ్బులు తీసుకోకుండా చేస్తూండటం రివాజు

పెంటమ్మ వంట పూర్తయింది

గణపతి ఆకు వేసుకొని, నీళ్ళు పెట్టుకొని, కొద్దిగా నీరు త్రాగి భోజనం ప్రారంభించాడు

మజ్జిగ వేసుకొంటుంటే, పోలయ్య వచ్చి, "గణపతీ! బాబు నిన్ను పిలుస్తున్నాడు. బేగిరా," అంటూ వెళ్ళిపోయాడు

"ఆఁ" అంటూ గబగబా తినేసి, చెయ్యి కడుక్కొని, 'అమ్మా! బాబుగారి దగ్గిరకెళ్తున్నాను,' అని పరుగుదీశాడు గణపతి

* * *

"ఇదిరా! గణపతీ, వారిప్పుడు రామ్మూర్తికి మొక్కు తీర్చాలికదరా! అందుకని వేరేగా ఎందుకు పెట్టటమని, నీ వసారాలోనే పెట్టేస్తాము. నువ్వు ఎక్కడికైనా వెళ్ళిపోతే వెళ్ళిపో, లేదూ అంటే అక్కడే నువ్వూ ఓ మూలకు కూర్చో!" అని చెప్పేశారు అవధాన్లుగారు

ఇంచుమించుగా ఏడుపు మొహంతో ఇల్లు చేరాడు గణపతి

* * *

బజార్లో పిచ్చిగా తిరుగుతున్నాడు గణపతి

శ్రీనివాసరావు ఎదురుపడి, 'ఏరా! గణపతీ, అవధాన్లు దించుతున్నాడంటగదా వినాయకుణ్ణి, నిజమేనా?" అని అడిగాడు

అవునన్నట్లు తల పంకించాడు, గణపతి ముందుకు నెళ్తూ

"ఛాన్సు కొట్టావులే, చందా డబ్బులుపెట్టి ఏదైనా కొనుక్కో" అన్న శ్రీనివాసరావు గొంతు వినపడనే వినపడింది గణపతికి. ఉక్రోషం ముంచుకొచ్చింది వాడికి

"ఏదయితేనేం, గణపతికి నేను సేవచేయక తప్పదు" అని గట్టిగా నిర్ణయించుకొన్నాడు గణపతి

* * *

తదియ సాయంకాలం —

"దేహినోస్మిన్ యథాదేహే, కౌమారం యౌవనం జరాః
తథా దేహాంతర ప్రాప్తిర్ధీర స్తత్ర నముహ్యతి"

అన్నట్లుగ్గా వృద్ధాప్యపు ఛాయను విడిచి దేహాంతరం ప్రాప్తుడవటానికిగాను, భాస్కరుడు బయలుదేరుతున్నాడు

అదే సమయంలో గణపతి బజార్లో హడావుడిగా తిరుగుతున్నాడు. సంచిలో సున్నపురాళ్ళు, పత్రి మొదలయినవి ఇమిడ్చి, ఊదుబత్తి, కర్పూరం తీసుకొన్నాడు. ఇంటికి వచ్చి, రాళ్ళు ఉడకవేశాడు

గాభరాగా తిరిగి నాలుగు మామిడికొమ్మలు తెచ్చాడు

అవధాన్లుగారింటికెళ్ళాడు

ఆయన మాంచి గాభరాలో నున్నారు

ఒకవైపు మున్నుం వాళ్ళని పురమాయిస్తూ, మామిడికొమ్మల తోరణాలు కట్టిస్తూ, కట్టించిన వాటిని నాయుడుగారింటికి తరలిస్తూ, బ్యాండు వాళ్ళతో బేరమాడుతూ, ఇలా విశ్వరూపం చూపుతున్నారు

ఆ సమయంలో గణపతి వెళ్ళి, "బాబుగారూ, రేపు పూజ ఎన్నింటిలోపట చెయ్యాలి" అని అడిగాడు

ఆయన వినిపించుకోలేదు

రెండోసారి మూడోసారి ఇలా ఐదుసార్లు అడిగాడు

ఆయన తన పనిలో మునిగిపోయి ఉన్నాడు

ఇలాగ కాదనిచెప్పి, తాను తాకితే కోపం వస్తుందన్న సంగతి మరచి, అవధాన్లుగారి చెయ్యి పట్టుకొని అడిగాడు "ఏమండీ! పూజ ఎంతకు చేయాలి?" అని

అంతే! అవధాన్లుగారు రెచ్చిపోయి, కోక తొక్కిన త్రాచులా ఎడాపెడా గణపతిని తిట్టి, చెంపలు వాయించేశారు. ఇంతలో శంకరం విడిపించి, గణపతిని బైటకు తీసుకెళ్ళి, "ఏమిటిరా, నీక్కావాలి?" అని ప్రశ్నించాడు

"రేపు పూజ ఎంతకు చేయాలి బాబూ?"

గణపతి మరలా అదే విషయం అడిగాడు

"రేపా? తొమ్మిదింబావు లోపల' అన్నాడు శంకరం

"ఆహా" అంటూ వెళ్ళిపోయాడు గణపతి

"పిచ్చి వెధవ!" అనుకుంటూ తిరిగి పన్లో పడ్డాడు శంకరం

శ్రీరాములునాయుడి ఇంటికి మూడిళ్ళ అవతల పెంటమ్మ ఇల్లు. నాయుడి వసారా చూసుకుంటూ నడుస్తున్నాడు గణపతి. అక్కడ తన నేస్తాలందరూ రామ్మూర్తితో కలిసి — రంగు కాగితాలు అంటిస్తున్నారు గుమ్మటానికి

'ఇందుకా వీళ్ళు తనతో కలియమని చెప్పింది' స్వగతంలో అనుకొన్నాడు గణపతి

* * *

చవితినాడు 'సంరంభాలన్నీ బ్రహ్మాండంగ ఉన్నాయని' ఒకరూ, 'మొక్కు అయితేనేం చక్కగ చేశాడు అవధాన్లు' అని ఒకరూ ఇలా వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి

గణపతి దేవుడికి పూజ చేద్దామంటే పంతులు దొరకలేదు. ఆ కాస్త చందా సొమ్ము గుమ్మటం కొనటానికీ, సున్నానికే సరిపోయింది. మరి రంగు కాగితాలులేవు. 'అవధాన్లుగారంటే డబ్బులు పుచ్చుకోకుండా పూజ చేస్తారుగానీ, మరెవరూ చేయరు' అనుకొని ఏమీ చేయలేక ఇన్ని పువ్వులు పత్రి జల్లేసి, కర్పూరం, ఊదొత్తులూ వెలిగించి — తనకొచ్చిన "శుక్లాంబరధరం" శ్లోకం చదివేశాడు

ఆ సాయంత్రం అందరూ అవధాన్లుగారి గణపతి దగ్గరకు వెళ్ళి చూసి వస్తున్నారు. పాపం గణపతిగాడి దేవుడిని చూడటానికి ఒక్కరూ రావటం లేదు. పైగా "పూజలేని దేవుడిని చూడటం మహాపాపం" అని అనుకుంటూ వెళ్ళిపోసాగారు. పాపం! గణపతి చాలా బాధపడ్డాడు

* * *

సరే! అనిచెప్పి, బయలుదేరి నాయుడిగారి వసారాలో అడుగుపెట్టి చూశాడు. రాత్రి సుమారు తొమ్మిది గంటలు. కుంకుమ పెట్టుకోబోతూ ఎందుకో కిటికీలోంచి చూశాడు. అంతే! గుండెలాగి పోయాయి గణపతికి

అక్కడ చందా డిబ్బీలో డబ్బులు తీసి, జేబులో వేసుకొంటున్నారు అవధాన్లుగారు. నాయుడుగారి ఇనప్పెట్టెగూడా సగం నిండింది. ఔనుమరి ఊరంతా వస్తున్నారు, వెళుతున్నారు. అయితే మొక్కేమీ లేదన్నమాట

అయితే, 'ఇందుకా! నన్ను ఇక్కడ వినాయకుణ్ణి దించవద్దంది' అనుకుని, గణపతి తల్లివద్దకు పరుగెత్తి తాను చూసింది చెప్పాడు

"ఆఁ!" అంటూ నోరు వెళ్ళబెట్టింది పెంటమ్మ

* * *

మర్నాడుదయం పెంటమ్మ లేచేసరికి, గణపతి మంచంమీద లేడు. "ఇదేమిటి చెప్మా," అనుకుని బయటకువచ్చి చూసేసరికి గుమ్మటంలేదు. వినాయక విగ్రహం లేదు. ఇంతలో గణపతి వచ్చాడు. "అమ్మా! విగ్రహాన్ని అనిపేశాను" అని నిర్లిప్తంగా అంటూ

అయోమయంగా చూస్తున్నది పెంటమ్మ

"మరెప్పుడూ వినాయకుణ్ణి దించను" అనుకొన్నాడు గణపతి ●


విమల్ లోక్‌ప్రియ సూటింగ్స్‌లో ఇప్పుడు ఎన్నో సరికొత్త రకాలు.

విశిష్టమయిన నేతదారాలు కంప్యూటర్‌పై మేచ్ చేయబడిన రంగులు
పిన్నలు, పెద్దలు మెచ్చే డిజైన్లు రిలయన్స్ టెక్స్‌టైల్స్‌వారి అత్యంత అధునాతనమైన
రిసెర్చి మరియు డెవలప్‌మెంట్‌వారి అసాధారణ కృషి ఫలితమే మీ డబ్బుకు
ఎక్కువ విలువనిచ్చే లోక్‌ప్రియ సూటింగ్ శ్రేణి





రిలయన్స్ టెక్స్‌టైల్స్‌వారి ఆర్ ఇ.డి విభాగం.



సినిమా

—జి.వి.జి.

కృష్ణ 'ఏకలవ్యుడు'గా ఎం. ఎస్. రెడ్డి చిత్రం

''ఏకలవ్యను తెరకెక్కించాలని నా చిరకాల వాంఛ. అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకర్షించే ఇతివృత్తం. పైగా మా హీరో కృష్ణగారికి 'అల్లూరి సీతారామరాజు' తర్వాత అలాంటి ఛాలెంజ్ పాత్ర. రచన సాగించడంలో కొండవీటి వేంకటకవి గారు మరోసారి విజృంభించారు. పలు రజతోత్సవ, స్వర్ణోత్సవ కన్నడ చిత్రాలను ప్రతిభావంతంగా డైరెక్ట్ చేసిన విజయారెడ్డి మా చిత్రానికి డైరెక్టరు. మా అందరి లక్ష్యం ప్రతిష్ఠాత్మకమైన జనరంజక చిత్రాన్ని రూపొందించడమే,'' అన్నారు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షులు, సహజకవి, ఉత్తమాభిరుచిగల నిర్మాత ఎం. ఎస్. రెడ్డి. జయప్రద, గుమ్మడి ఆదిగాగలవారితో ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభమై, ఏప్రిల్‌కు పూర్తవుతుంది. గీతాలు జనవరిలో ధ్వనిముద్రితా లవుతాయి.

దాసరి దర్శకత్వంలో ఎ. ఎన్. ఆర్., కృష్ణ

''జనవరి 23న షూటింగ్ మొదలై, ఏప్రిల్‌కు పూర్తవుతుంది,'' అన్నారు కోటగిరి గోపాలరావు. ఈయన నిర్మించే కోటగిరి ఫిలిమ్స్ చిత్రంలో ఎ. ఎన్. ఆర్., కృష్ణ, జయసుధ, శ్రీదేవి ముఖ్య భూమికలు నిర్వహిస్తారు.




'కృష్ణార్జునులు'లో శోభన్‌బాబు, శ్రీదేవి, కృష్ణ

మహాప్రస్థానం

''విజయవాడ ప్రాంతాల్లో డిసెంబర్ మొదటి వారంలో మొదలెడుతున్నాం.'' అన్నారు మాదాల రంగారావు. ఈయన సారథ్యంలో నవీన్ ఆర్ట్ పిక్చర్స్‌వారి ''మహాప్రస్థానం'' చిత్రానికి శ్రీశ్రీ మాటలు, పాటలు సమకూర్చి సమర్పిస్తారు. క్రాంతి కథకుడు. చక్రవర్తి సంగీతం, ఆర్. రామారావు ఛాయ, సుబ్బారావు కూర్పు నిర్వహిస్తారు. ''ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది,'' అన్నారు దర్శక నిర్మాత కె. హేమాంబరధరరావు.

'మగాడా! మొగుడివికాకు'లో ఫణి, జ్యోతి, విజ్జిబాబు



అన్నపూర్ణ స్టూడియోస్ చిత్రం

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో శ్రీమతి అన్నపూర్ణ సమర్పించే చిత్రం జూలైలో సెట్స్‌కు వెళ్ళి, అక్టోబర్‌లో చిత్రీకరణ ముగుస్తుంది. ఎ.ఎన్.ఆర్. సరసన శ్రీదేవి నాయిక. వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మాతలు.

కె. వి. నందనరావు డైరెక్షన్‌లో రాధిక ద్విపాత్రాభినయం

''రాధిక డ్యూయెల్ రోల్ వేయడం ఇదే ఫస్ట్ టయిమ్. హైద్రాబాద్ భాగ్యనగర్ స్టూడియోలో నవంబర్ 17 నుంచి నెలాఖరు వరకు జరిగిన ఫస్ట్ షెడ్యూల్‌తో ఎనిమిది రీళ్ళు పూర్తిచేశాం,'' అన్నారు కె. వి. నందనరావు. ఈయన దర్శకత్వం నెఱపే రోహిణీ క్రియేషన్స్ చిత్రంలో మురళీమోహన్ హీరో. సత్యనారాయణ, మోహన్‌బాబు, ప్రసాద్ బాబు, నరసింహరాజు, నిర్మల, మమత, సరోజ, జ్యోతిలక్ష్మి, సి.హెచ్. కృష్ణమూర్తి, వీరభద్రరావు, పొట్టూరి సుబ్బారావు, జి. ఎస్. స్వామి, స్వర్గీయ ఎస్ వి. రంగారావు కుమారుడు ఎస్. కె. రావు పాల్గొంటున్నారు. ఆర్. కె. ధర్మరాజు కథకు రాజశ్రీ సంభాషణలకర్త. దాసరి, వేటూరి, సి. నారాయణరెడ్డి, రాజశ్రీ గీతాలకు చక్రవర్తి సంగీత దర్శకుడు. కె. ఎస్. హరి ఛాయాగ్రాహకుడు. ''డిసెంబర్ 10 నుంచి 24 వరకు అన్నపూర్ణా స్టూడియోస్, శ్రీ సారథీ స్టూడియోస్, భాగ్యనగర్ స్టూడియోస్‌లలో జరిగే తదుపరి షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది,'' అన్నారు నిర్మాత జి. యుగంధర్.



'జయసుధ'లో ఒక సన్నివేశం

కృష్ణంరాజుతో అమృతా ఫిలిమ్స్ చిత్రం

"మా సంస్థ ఎనిమిదవ చిత్రం — నేను డైరెక్టు చేసే రెండవ చిత్రం కొత్త సంవత్సరంలో ప్రారంభమవుతుంది," అన్నారు ఎం. బాలయ్య, బి.ఎ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చి సమర్పించే ఈ కొత్త చిత్రంలో కృష్ణంరాజు హీరో. అలవర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు నిర్మాతలు.

బాలచందర్ దర్శకత్వంలో ఆర్. ఎస్. రాజు చిత్రం

"విశాఖపట్నం పరిసరాలలో ఒకే షెడ్యూల్‌లో పూర్తిచేస్తాం," అన్నారు ఆర్. ఎస్. రాజు. ఈయన లోగడ "చిల్లరకొట్టు చిట్టెమ్మ" చిత్రాన్ని నిర్మించారు. కొత్త చిత్రానికి గణేశ్ పాత్రో మాటలు, ఆత్రేయ గీతాలు, ఎం. ఎస్. విశ్వనాథం సంగీతం, లోక్‌నాథ్ ఛాయ తెరవెనుక హంగులు. ఈ చిత్రంలో కొంతమంది కొత్త నటీనటులను పరిచయం చేస్తున్నట్లు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కె. బాలచందర్ తెలిపారు.

యువచిత్ర వారి 3వ చిత్రంలో కృష్ణంరాజు, డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు

"సీతామాలక్ష్మి, గోరింటాకు" లాంటి ఉదాత్తమైన చిత్రాలను అందించిన యువచిత్ర కొత్త చిత్ర నిర్మాణానికి ఉపక్రమించింది. "మార్చిలో షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు కె. మురారి. ఈయన సమర్పణలో కె. నరసింహం నాయుడు నిర్మించే చిత్రంలో కృష్ణంరాజు హీరో. కె. వి. మహదేవన్ సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, తోట శిల్పం, జి. జి. కృష్ణారావు కూర్పుతో కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

ఉక్కు పిడికిళ్ళు

"జగ్గయ్యపేట పరిసరాలలోనే నిర్విరామంగా షూటింగ్ పూర్తవుతుంది. జనవరి నుంచి షూటింగ్," అన్నారు ప్రస్తుతం "జగన్నాథ రథచక్రాలు" నిర్మిస్తున్న తమ్మారెడ్డి వి. కె. తోటకూర ఆశాలత కథతో, టి. కె. భరద్వాజ నిర్వహణలో తయారయ్యే చరిత చిత్ర కంబైన్స్ "ఉక్కు పిడికిళ్ళు" చిత్రంలో చిరంజీవి, సాయిచంద్ ప్రభృతులు పాల్గొంటారు.

జి. రామినీడు దర్శకత్వంలో శోభన్ ద్విపాత్రాభినయం

"జనవరిలో షూటింగ్," అన్నారు జి. రామినీడు. ఈయన దర్శకత్వంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం నిర్వహించే చిత్రంలో మురళీమోహన్, మాదాల రంగారావు, శారద ఇంతవరకు నిర్ణయమయ్యారు. కొంతమంది కొత్తవారిని పరిచయం చేస్తున్నట్లు నిర్మాత ఆలపాటి రంగారావు చెప్పారు. మోహన్‌దాస్ సంభాషణలకర్త. వేటూరి, దాసం గోపాలకృష్ణ గీతాలకు చక్రవర్తి సంగీతమిస్తారు. దిలీప్‌సింగ్ శిల్పం, అంకిరెడ్డి కూర్పు నిర్వహిస్తారు. "ఇతిహాసం" అనే మలయాళ చిత్రం ఆధారంగా ఈ శ్రీనాథ్ మూవీస్‌వారి చిత్రం తయారవుతుంది.


కరుణశ్రీ ఫిలిమ్స్


"ఫిబ్రవరి 10 నుంచి షూటింగ్," అన్నారు రాజాచంద్ర. ఈయన దర్శకత్వంలో నన్నపనేని సుధాకర్ సమర్పించే చిత్రంలో మురళీమోహన్ సరసన రాధిక నాయిక.

సురేష్ ప్రొడక్షన్స్ చిత్రంలో ఎ. ఎన్. ఆర్., డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు

"రజనీకాంత్‌తో నేను నిర్మిస్తున్న తమిళ చిత్రం ఫిబ్రవరిలో రిలీజవుతుంది. ఆ నెలలోనే తెలుగు పిక్చర్‌ను స్టార్ట్ చేస్తాము," అన్నారు నిర్మాత డి. రామానాయుడు. ఎ. ఎన్. ఆర్. సరసన శ్రీదేవి నాయిక. కె. రాఘవేంద్రరావు దర్శకుడు.

'వంశగౌరవం'లో విజయశాంతి, జానకి





"మధురస్వప్నంలో జయప్రద

మధురస్వప్నంలో మనువుకోపం

గోపాల్ (కృష్ణంరాజు)ను చూడగానే రాధ "రండి — రండి కూర్చోండి," అంటూ ఆహ్వానించింది.

"కూర్చుంటే అవతల కొంపలు అంటుకుంటాయండి. మీకు తెలుసో — తెలీదో... నేను ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేశాను," అన్నాడు గోపాల్.

"విన్నానండీ. చాలా బాధపడ్డాను."

"ఇంతకంటే బాధ పడాల్సిన పరిస్థితి వచ్చిందండి ... నేను వేరే ఇల్లు తీసుకున్నానండీ."

"మంచిదేకదండీ ?"

"ఏం మంచిదండీ ? ఇదివరకంటే క్వార్టర్స్‌లో ఉండేవాడ్ని. అన్నీ వాళ్ళే చూసి పెట్టేవాళ్ళు. ఇప్పుడు సొంతిల్లంటే మాటలటండీ? పొద్దున్నే పొయ్యిరాజేసి, ఇంత కాఫీ పొయ్యాలి. రాత్రి, మధ్యాహ్నం అన్నంవండాలా ? దానికో మనిషుండాలండీ. మొక్కలకి నీళ్ళు పొయ్యాలి; రాత్రింట్లో దీపం వెలిగించాలి. దానికో మనిషుండాలండీ."

"ఇంతమందెందుకండీ ? అన్నీ చేసిపెట్టే ఒక మనిషిని చూసుకోవచ్చుగా ?"

"అన్నీ చేసిపెట్టే ఇంటరెస్ట్ ఎవరికుంటుందండీ ? కట్టుకున్న భార్యుండాలి. ఇల్లాలికి ఉండాలి."

"పోనీ—ఒక ఇల్లాల్నే చూసుకోలేక పోయారా?"

"ఆ విషయమే మీతో సంప్రదించి, మీ సమ్మతి తెలుసుకోవాలని వచ్చాను."

"అంటే, మీ అభిప్రాయం?" రాధ తీక్షణంగా చూసింది.

"ఏంలేదు. మీరొప్పుకొంటే, నా ఇంటికో ఇల్లాలు వస్తుంది."

"ఏమిటండీ మీరనేది ? మీ ఇల్లు ఊడవడానికి, ముగ్గులు పెట్టడానికి, వండి వడ్డించడానికి, మొక్కలకు నీళ్ళు పోయడానికి నేను కావాలా ?"

"అబ్బెబ్బె ... అది కాదండీ ... ఇల్లాలంటే ఎన్నో బాధ్యతలుంటాయి. సంసారం చేయాలా ? పిల్లల్ని కనాలా ? ... ఇట్లాంటి డెవలప్‌మెంట్స్."

"అంటే ... మీ దృష్టిలో భార్యలంటే, పిల్లల్నికనే యంత్రం అనుకుంటున్నారా ?"

"నో ... నో ... మీరు నన్ను అపార్థం చేసుకున్నారు."

"అపార్థంలేదు; అర్థంలేదు. ముందు మీరు బైటికి నడవండి. మీ ఇంటి చాకిరీ చెయ్యడానికి ఇంకెవరినైనా చూసుకోండి."

తన కోరికల కల ఇలా కరిగిపోయినందుకు గోపాల్ వెనుతిరిగాడు.

అసంఖ్యాక పాఠకులను ఆకట్టుకున్న యద్దనపూడి సులోచనారాణి నవలను కృష్ణంరాజు సమర్పణలో గోపీకృష్ణామూవీస్ వారు తెరకెక్కిస్తున్నారు. ఈ సంస్థ తరఫున నిర్మాత యు. సూర్యనారాయణరాజు లోగడ "కృష్ణవేణి, భక్తకన్నప్ప, అమరదీపం"లాంటిమహోత్కృష్టమైన చిత్రాలను నిర్మించిన విషయం ప్రేక్షకులకు విదితమే. ఎక్కువ భాగం పశ్చిమగోదావరిజిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో చిత్రీకరణ జరిపినట్లు డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు తెలియజేశారు. కృష్ణంరాజు, జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రంగనాథ్, గిరిబాబు, సారథి, చలపతిరావు, సాక్షిరంగారావు, మాడా, జయసుధ, జయప్రద, నిర్మల, అత్తిలిలక్ష్మి, కుమారి రోహిణి పాత్రధారులు. ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి గీతాలకు సత్యం సంగీతమిచ్చారు. కె. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. భాస్కరరాజు, డి. వెంకటరత్నం, జి. సత్యం, బి. సూర్యనారాయణ, వర్మ, సలీమ్, డి. ఎస్. రాజు, పి. సుబ్రహ్మణ్యం, జి. సత్యనారాయణరాజు తెరవెనుక కృషిచేస్తున్నారు.

నాణ్యత కొండెత్తు...వెల వీసమెత్తు.

అమూల్‌వారి న్యూట్రమూల్ అదే, శ్రేష్ఠతకు హామీ. పరిపుష్టమైన కోకో. హితకరమైన అమూల్ పాలు. ప్రశస్తమైన మాల్టు అతి ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు మరి సాటిలేని ఆ శక్తి కారక లక్షణాలు ఇవన్నీ మీకు మిగత వాటికన్న ఇంచుమించు 4 రూపాయలు తక్కువ వెలకు.
న్యూట్రమూల్ వస్తాదుగా అవండి..
ఆ తేడా ఆనందించండి.



మిగతివాటికన్న ఇంచుమించు 4 రూ చవక!

ఇటువంటి ఆహార పానీయాల ధరల పోలిక (రూ.)*
నాన్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్

	500 గ్రాం.	800 గ్రాం.	1000 గ్రాం.
న్యూట్రమూల్ డబ్బా	13.83	–	26.67
మాల్టోవా సీసా	17.58	–	–
బోర్న్‌విటా డబ్బా	17.68	26.97	–
బూస్ట్ సీసా	18.87	–	–

*మార్చి '81లో కొనుగోలుదారుల గరిష్ఠ ధర. స్థానిక పన్నులు అదనం.



మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్. 388 001

daCunha/81/GCM/53/TL

సీరియల్

జీవితవనంలో కొత్తగాలి

కుందుర్తి ఇందిరాదేవి

15

(గత సంచిక తరువాయి)

నా జీవితం హాయిగా ఆనందంగా గడుస్తోంది

ఒకరోజు కిరణ్ నామీద దెబ్బలాటకి దిగుతూ 'మనం ఇద్దరం ఇంతవరకూ ఒక్క సినిమా అయినా చూశామా?'' అన్నాడు ఎప్పుడూ మేం కనుకుని కబుర్లు చెప్పకుందుకే టైం చాలదు అందుకే అసలు సినిమాల చూడలేదింతవరకూ

''చూళ్ళేదు'' అన్నాను వెంటనే

''అయితే చూద్దాం''

''ఎప్పుడు, ఏ సినిమా ?''

''నీకు ఎప్పుడు తీరిక ఉంటే అప్పుడే ఏ సినిమానో నువ్వే నిర్ణయించు''

''అయితే నా బర్త్ డేకి వెడదాం''

''బర్త్ డే! ఎప్పుడు'' కిరణ్ ఆశ్చర్యంగా చూశాడు

''ఏప్రిల్ ఫస్ట్'' సిగ్గుపడుతూ అన్నాను

''అయితే ఏప్రిల్ ఫూల్'' కిరణ్ ఫక్కున నవ్వాడు

నేను బుంగమూతి పెట్టాను

''అయితే రాణీగారు ఏ సినిమా అంటే రాజా వారు రెడీ''

''ప్రేమనగర్''

కిరణ్ కొంటెగా చూస్తూ ''ప్రేమనగర్'' ఓయస్. రాణీగారి కోరికని మన్నిస్తున్నాం'' అన్నాడు

''ఆ సినిమా ఆడుతోంది సుదర్శన్‌లో'' వెంటనే అన్నాను

''ఓ కే! ఓ కే'' అన్నాడు కిరణ్

''నేను ప్రేమనగర్ చూడలేదు అంటే విమల నన్ను ఎంత వెక్కిరించిందని నేను ఒట్టి అడివిమనిషినట'' ఉక్రోషం నిండిన స్వరంతో అన్నాను.

''విమల! ఎవరావిడ ?''

''మా కొలీగ్''

ఫక్కున నవ్వాడు. కిరణ్ లేస్తూ—

''కొంచెం బజార్లో పని ఉంది వెళదాం రా'' అన్నాడు నాకు చేయి అందిస్తూ

ఇద్దరం బజారు వెళ్ళాము కిరణ్ ఒక బట్టలషాపుముందు స్కూటరాపి ''రా వెడదాం'' అన్నాడు

నేను అనుమానంగా చూస్తూ ''ఎక్కడికి ?'' అన్నాను.

కిరణ్ చిరుకోపంగా చూసి ''స్పష్టంగా టేకాయంత అక్షరాలతో 'బట్టలషాపు' అన్న బోర్డు కనబడటంలా'' అన్నాడు.

''బట్టలా! ఎందుకు ?''

''కట్టుకోడానికి.''

''ఎవరు ?'' నేను ప్రశ్నార్థకంగా అడిగాను

''ఇంకెవరు ఎల్లుండి పుట్టబోతున్న పాపాయికి'' అన్నాడతను.

నేను మొహం తిప్పేసుకుంటూ ''పుట్టిన పాపాయి చీర కట్టదు'' అన్నాను.

జరిగిన కథ - 8 : పోతూ పోతూ ఆ కుటుంబ భారంతోపాటు చేసిన అప్పు కూడ పెద్దకూతురైన సంధ్యపై వేసి కన్నుమూస్తాడు ఆమె తండ్రి. ఓ చిన్న ఉద్యోగం చేస్తూ తల్లితో పాటుగా తమ్ముణ్ణి, ముగ్గురు చెల్లెళ్ళను పోషిస్తూ వాళ్ళకి చదువు సంధ్యలు చెప్పిస్తుంటుంది ఎప్పుడైనా డబ్బు అవసరమైతే తన స్నేహితురాలు ప్రమీల దగ్గర తెచ్చుకుని మళ్లీ ఇచ్చేస్తుంటుంది ప్రమీల అన్న కిరణ్‌తో సంధ్య స్నేహం చిగుళ్ళు తొడుగుతూంటుంది ప్రమీల పుట్టినరోజు పార్టీకి సంధ్యా, కిరణ్‌లు వెళతారు, ఆమె ఆహ్వానించగా పార్టీ పూర్తయిన తర్వాత తన స్కూటర్‌పై సంధ్యను వాళ్లింటి దగ్గర దించి వెళతాడు కిరణ్ సంధ్యకు దగ్గర కావాలనే ఉద్దేశ్యంతో కిరణ్ చేసే పనులు ఆమెకు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయ్! శశి ఎవరో అబ్బాయితో తిరుగుతుండగా చూసిన ప్రమీల చేస్తేగాని తన కర్తవ్యం ఏమిటో గుర్తుకు రాలేదు సంధ్యకి శశి ఎవరితోనో తిరగడం తన కళ్లారా చూసిన సంధ్య నిశ్చేష్టురాలవుతుంది ఒకరోజు ''సంధ్యా ఐ లైక్ యూ! ఐ లవ్ యూ'' అని కిరణ్ చెప్పగా ఆమె ఉక్కిరిబిక్కిరవుతుంది శశి చదువు పూర్తయి ఉద్యోగంలో చేరగానే ఆమెకు ఆ ఇంటి బాధ్యత అప్పగించి సంధ్యా, కిరణ్‌లు పెళ్లి చేసుకొని తామూ సహాయపడాలని నిశ్చయించుకొంటారు తను అన్నమాటలకు శశి తన ప్రియుడు ప్రకాష్‌తో నిక్కచ్చిగా మాట్లాడి వెళ్లిపోవడం చూసిన సంధ్య ఆశ్చర్యపోతుంది. ఆమె అభిమానానికి

కిరణ్ నా చెయ్యి పట్టుకుని – ''మరి కట్టుకుంటే చూడాలని నాకు కోరిగ్గా ఉంది'' అన్నాడు

''కిరణ్'' నేనింకేదో చెప్పబోయాను

కిరణ్ నోటిమీద చూపుడువేలు వేసుకుని—

''ప్లీజ్! నాతో ఆర్గ్యూ చెయ్యకు నేనింతవరకూ నీకు ఏమీ ఇవ్వలేదు. నీ పుట్టినరోజుకి నేను సరదాపడి కొంటున్నాను'' అన్నాడు

''నో! నో! పెళ్ళయింతర్వాత నీ ఇష్టం ఎన్ని చీరెలు కొన్నా నేను అభ్యంతరం పెట్టను ఇప్పుడు వద్దు కిరణ్ ప్లీజ్!'' అన్నాను అర్థింపుగా

కిరణ్ చురచుర చూస్తూ ''నువ్వు నన్నెందుకిలా దూరంగా ఉంచుతావు'' అన్నాడు అతనికి బాగా కోపం వచ్చిందిలా ఉంది

నేను నవ్వుతూ అన్నాను ''మన పెళ్ళయింతర్వాత ఇప్పుడు నేను కొనలేను మొత్తం అన్నాసరే కొనాల్సిందే అని పేచీ పెట్టయినా కొనిపించుకుంటాగా! అలా కొనకపోతే తిండి మానేసి, ఏడిచి అయినా బోలెడు చీరలు కొనుక్కుంటాను అప్పుడు నువ్వే నామీద కోపంవచ్చి తిడతావుకూడా చూడు''

కిరణ్ కళ్ళల్లో వింతయిన కాంతి తళుక్కుమంది

''అప్పుడు కొనమని నువ్వే ప్రాణం తీస్తావని అంటున్నావుగా. మరి నేను ముచ్చటపడి చీర కొనిపెట్టేదెప్పుడు? ప్లీజ్ వాదించకుండా రా'' అన్నాడు

నేను వెంటనే సమాధానం చెప్పలేనిదానిలా చూశాను అతను నా అరచేతిలో గిల్లుతూ ''మొన్నటికి, మొన్న ఫ్యాన్ కొంటానంటే ఒద్దు పొమ్మని దెబ్బలాడావు. ఈరోజు చీర కొంటానంటే కాదు, కూడదు అంటున్నావు ఇక ఇంకొక్క మాట మాట్లాడావంటే నామీద ఒట్టే! చెప్తున్నా'' అన్నాడు

అప్పటికే చుట్టుపక్కలవాళ్ళ దృష్టి మామీద పడటంతో నానోరు టక్కున మూత పడింది కిరణ్ చెయ్యి పట్టుకుని లోపలికి నడిచాను అతను కిరణ్‌ని మర్యాదగా పలకరిస్తూ,

''రండి సార్ రండి! ఈమధ్య అసలు రావటం మానేశారు ప్యాంటు బట్టలు చూపించనా అమ్మగారికి చీరలు కూడా చూపించనా సార్'' అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తూనే మాకు కూర్చునేందుకు కుర్చీలు చూపించాడు అతనితో బట్టల షాపులోకి అడుగుపెట్టగానే నేను కిరణ్‌మీద కోపాన్నంతా మరిచిపోయాను కిరణ్ చీరలు చూపమన్నాడు

రకరకాల చీరలు గుట్టలు గుట్టలుగా మా ముందు పడేసి వాటి నాణ్యతను, ఖరీదుని, ఆ చీరలు ఏ సినిమా తారలు ఏ సినిమాలో కట్టుకున్నారో వర్ణించి చెప్తున్నాడు

కిరణ్ ఒక్కొక్కటి ఓపిగ్గా పరీక్షగా చూస్తుంటే నేను దిక్కులు చూస్తూ కూర్చున్నాను నిజానికి నాకు అసలు బట్టల విషయం తెలీదు కంటికి ఏది అందంగా కనిపిస్తే అదే కొనేస్తాను మెల్లిగా కిరణ్ భుజం గిల్లి -

''షల్ ఐ హెల్ప్ యూ సర్'' అన్నాను

''నో! థ్యాంక్స్'' అన్నాడు కిరణ్

నేను కోపం తెచ్చుకుంటూ ''నీ కసలు మేనర్స్

తెలీవు ఎన్ను సం|ప్రదించకుండానే చీరలు చూస్తున్నావు'' అన్నాను ఫిర్యాదుగా

అతను రక్కున నెత్తిమీద కొట్టుకుని ''సారీ! సారీ సంధ్యా రా ఏ చీర బాగుందో చూడు ఈ డిజైన్ చూడు ఎలా ఉందో'' అన్నాడు నవ్వుతూ

నేను కూడా సీరియస్‌గా బట్టలు చూస్తూ ఎఱ్ఱగా ఉన్నచీరమీద తెల్లటి బండిచక్రాలున్నది తీసి,

''కిరణ్! ఇది బాగుంది చూడు'' అన్నాను

కిరణ్ చిరాగ్గా చూసి దాన్ని అవతలకి తోశాడు నేను మళ్ళీ ఇంకోటి తీశాను ఆకుపచ్చరంగు మధ్యలో పైనా క్రిందా పెద్ద పెద్ద బోర్డర్లు మధ్యలో నిలువు చారలు ఉన్నది

''ఏయ్ కిరణ్! ఇది బాగుంది చూడు మొన్న మా విమల కూడా ఇటువంటిదే కొన్నది'' అన్నాను నేను ఉత్సాహంగా పిలిచేసరికి కిరణ్ ఇటు తిరిగి నా వైపు కొర కొరా చూసి,

''ఛట్! కర్టెన్ గుడ్డలా ఉంది'' అని అది తీసి అవతల పడేశాడు

నా కంటికి గులాబీ రంగుచీర మళ్ళీ ఆకర్షించింది కుచ్చీ దగ్గర తెల్లటి తెలుపు, నలుపు గళ్ళు, క్రిందంతా గులాబీరంగు నేను తటపటాయింపుగా దాన్ని చూస్తుంటే కిరణ్ నాలుగయిదు చీరలు తీసి నచ్చలేదు అంటూ దానిమీద పడేశాడు

నాకు నీరసం వచ్చింది నేను చీర కొనాలంటే పది నిముషాలు ఈ కిరణ్ మహాశయుడు ఆడవాళ్ళ కన్నా అన్యాయంగా మరీ ఆలస్యం చేస్తున్నాడు

''నీ కన్నా ఆడవాళ్ళు నయం'' అన్నాను చిరాగ్గా

''నువ్వు కాసేపు మాట్లాడకుండా కూర్చో'' అని నన్ను కసిరాడు

సేల్స్‌మెన్‌కి మమ్మల్ని చూస్తుంటే చాలా విచిత్రంగావుంది కాబోలు కుతూహలంగా చూస్తున్నాడు సాధారణంగా ఆడవాళ్ళతో షాపింగ్‌కివస్తే మగవాళ్ళు విసుక్కోవటం రివాజు అబ్బే! మా చరిత్రలో అంతా తారుమారు

నేను మళ్ళీ చీరల గుట్టమీదికి దాడిచేశాను

నల్లటిచీర దానిపై తెలుపు పసుపు, ఆకుపచ్చ ఉన్న డిజైను అది చూడగానే నాకు వెంటనే నచ్చింది

''ఏయ్ కిరణ్! ఈ నల్లచీర '' నా మాట పూర్తి కానేలేదు

''నీ మొహం అసలే నల్లటిదానివి దానికి తోడు నల్లచీర కూడానా ఛ అదసలు బాగోలేదు'' అన్నాడు తల తిప్పకుండానే

అతను ముందుగానే చూశాడులా ఉంది నేను ఉస్సురన్నట్టు దానివేపు చూస్తూ, ''బాగానే ఉందిగా అతను సరిగ్గా చూసి ఉండడు'' అనుకుంటూ,

''ఏయ్ కిరణ్! ఈ చీరసలు నువ్వు సరిగ్గా చూశావా? ఈ డిజైన్ ఈ చీరకి ఎంతందంగా ఉందో చూడు'' అన్నాను చీరవిప్పి అతని ముందు పరుస్తూ

అతను తలతిప్పి ఆ చీరవైపు క్షణం సీరియస్‌గా చూశాడు తర్వాత నవ్వుతూ

''మీ విమల చెప్పింది కరెక్టే! నువ్వు నిజంగా పిచ్చిమనిషివే'' అన్నాడు సేల్స్‌మెన్ కిసుక్కున నవ్వాడు

నేను ఉక్రోషంగా ఆ చీరతీసి అతనిమీద పడేసి 'నాకసలు తెలీదు నీ ఇష్టం వచ్చింది నువ్వే కొనుక్కో'' అన్నాను

అతను నా కోపం ఏమీ లక్ష్యంలేనివాడిలా ''రైట్! నువ్విలా బుద్ధిమంతురాలిలా కూర్చున్నా





జీవితవనంలో కొత్తగాలి

వంటే నా చీర సెలెక్షన్ ఒక్క అయిదు నిముషాల్లో పూర్తిచేస్తాను'' అంటూ మళ్ళీ ఆ చీరలు చూడటంలో మునిగిపోయాడు నేను షాపులోకి వచ్చేపోయే కస్టమర్సుని చూడసాగాను

''ఇదిగో! చూడు ఈ చీర ఎలా ఉందో'' అన్నాడు కిరణ్ నా భుజంమీద తడుతూ నేను ఉలిక్కిపడి తరిగి చూశాను కిరణ్ కళ్ళు సంభ్రమంగా ఉన్నాయి ''చూడు నీ రంగుకి సరిపోయే చీరకోసం ఎంతకష్టపడ్డానో? ఎలా ఉంది'' అన్నాడు

సేల్స్‌మెన్ ప్రశంసగా ''వండ్రఫుల్ సెలెక్షన్ సార్'' అన్నాడు

నేను ముగ్ధురాలిలా ఆ చీర చేతిలోకి తీసుకున్నాను పసుపు పచ్చని రంగుచీర దానికి అందమైన బోర్డర్

'వాట్ ఎ లవ్లీ శారీ కిరణ్'' అన్నాను వెలిగిపోతున్న మొహంతో

అతను చీరతీసి నా ఒంటిమీద వేసి –

''ఇప్పుడు చీర ఎంతందంగా ఉందో చూడు ఇప్పుడు నీకెంత బాగుందో తెలుసా'' అన్నాడు ఆనందంగా

''ఓ కే సర్! యు ఆర్ మోస్ట్ ఎక్స్‌పర్ట్ ఇన్ చీరల సెలెక్షన్'' అంటూ ఒక సర్టిఫికేట్ ఇచ్చేశాను

సేల్స్‌మెన్ దానికి మేచ్ అయ్యే బ్లవుజ్ పీస్ తీసి ఇచ్చాడు

''ఖరీదు ఎంత'' ఆరాగా అన్నాను

కిరణ్ పాకెట్ తీసుకుంటూ రెండో చెయ్యి దూరంగా చాపి ''ఇంత'' అన్నాడు నేను మూతి తిప్పాను బిల్ చెల్లించి బయటికి వచ్చాము

''బ్లవుజ్ కుట్టించవు'' అన్నాడు

''ఊహూ! మా అమ్మ కు డు తు ం ది'' అన్నాను

ఇద్దరం కామత్‌లో ఐస్‌క్రీమ్ తిన్నాము

నేను స్కూటర్ దిగి ప్యాకెట్ తీసుకుంటూ -

''గుడ్‌నైట్ డియర్'' అన్నాను

''ఎల్లుండి మర్చిపోకుండా సెలవుపెట్టి వస్తాను గుడ్‌నైట్ మై స్వీట్ డార్లింగ్'' అని చెప్పి కిరణ్ వెళ్ళిపోయాడు

నేను చీర ప్యాకెట్ తీసుకుని ఇంట్లోకి అడుగు పెట్టగానే అందరూ ఆశ్చర్యపోయారు అసలు ఈమధ్య పుట్టినరోజుకి మానేశాము బట్టలు కొనటం ఉష ప్యాకెట్ విప్పింది

16

ఏప్రిల్ ఫస్ట్!

నేను ఈ భూమ్మీద ఊపిరి పీల్చుకున్న రోజు సాధారణంగా నా చిన్ననాటి నుండి పుట్టినరోజునాడు అమ్మ తలంటుపోసి కొత్తబట్టలు ఇస్తుంది ఇంట్లో స్వీట్ చేస్తుంది నాలుగు సంవత్సరాల నుండి ఈ నియమం కాస్త మూలబడింది దానికి ఆర్థిక పరిస్థితులే కానీ, నాన్నగారులేని లోటే కాని, ఏదో ఒక కారణంవల్ల పుట్టినరోజు చేసుకోవటం నేమా మానేశాను

కానీ ఈ పుట్టినరోజు మాత్రం నా జీవితంలో ఎన్నడు మర్చిపోలేని పండుగలా ఉంది నా ప్రాణానికి

ఇజం కాదు నిజం

ముప్పది నాలుగేళ్ళ ప్రజాతంత్ర భార్యానాళ్
తయార్లైన
స్వతంత్ర భారతదేశం – సోషలిజం మార్కు
అగ్గిపెట్టె
అభ్యుదయ భావాల అగ్గిపుల్లలెన్ని వున్నా
సామాన్యుడి బ్రతుకులో వెలుగు మాత్రం సున్నా

— రమణశ్రీ

ఈ పుట్టినరోజు అతి ముఖ్యమైనదిగా అనిపించసాగింది ప్రొద్దున లేవగానే కూనిరాగాలు తీస్తూ తలంటుపోసుకున్నాను కిరణ్ కొన్న కొత్తచీర, కొత్తజాకెట్టు వేసుకున్నాను కళ్ళను కాటుక దిద్దుకుంటుండంగా శశివచ్చి నా కాళ్ళకి పసుపు రాసింది మెడలో ఒంటిపేట సన్నటి గొలుసు ఉంది అది సరిదీసుకుంటూ ఉంటే మీనా పసుపు పచ్చటి గాజులు తెచ్చి,

''అక్కా నీకు ఇవి ఉషక్క ఇవ్వమంది'' అంది శశి సన్నజాజుల దండ తెచ్చింది

మా ఉషకి అసలే మేచింగ్‌ల పిచ్చి ఫ్యాషన్ల సీతాకోకచిలుక. నా చీర చూసి అప్పుడే మేచింగ్ గాజుల్లు తెచ్చింది నేను రెండుచేతుల నిండా గాజులు వేసుకున్నాను బయటికి వచ్చి ముందు గదిలో గోడలకి తగిలించి ఉన్న ఫొటోల దగ్గరకెళ్ళాను ఆంజనేయస్వామి ఫొటో ప్రక్కనే ఠీవీగా ఉన్న నాన్నగారి ఫొటో ఉంది నేను కళ్ళు మూసుకుని దణ్ణం పెట్టాను

''నాన్నా! నాకు చేతనయినంతవరకూ ఈ ఇంటికి నా శాయశక్తులా తోడ్పడతాను నాకు పెళ్ళి చేయాలని నువ్వు ఎన్నో కలలు కన్నావు నువ్వు కలలుకన్న అపురూపమైన వ్యక్తే నాకు భర్తగా రాబోతున్నాడు నన్ను ఆశీర్వదించు నాన్నా'' అని మనసులోనే ప్రార్థన చేసుకున్నాను

తర్వాత వచ్చి అమ్మ కాళ్ళకి నమస్కారం చేశాను అమ్మ నన్ను లేవదీసి నుదుట ముద్దు పెట్టుకుంది అమ్మ కళ్ళలో జలజలా కన్నీళ్ళు జారాయి

ఇంతలో శశి, ఉష, మీనా, ఫల్గుణ –

''హేపీ బర్త్‌డే సంధ్యక్కా'' అన్నారు కోరస్‌గా

''థ్యాంక్స్యూ'' అన్నాను నవ్వుతూ

అమ్మ నా పుట్టినరోజున రవ్వకేసరి చేసింది అది తిని బయటపడ్డాను

నేనూ, కిరణ్ ప్రమీలావాళ్ళ ఇంట్లో కలుసుకునేటట్టు ముందుగానే నిర్ణయించుకున్నాము ఆఫీసుకి సెలవు కూడా పెట్టేశాను నేను వెళ్ళేసరికి ప్రమీల కుక్కపిల్లని ఒళ్ళో కూర్చోబెట్టుకుని బిస్కెట్ తినిపిస్తోంది నన్ను చూడగానే కుక్కపిల్లని వదిలి సంభ్రమంగా లేచివచ్చింది

''మై గాడ్! సంధ్యేనా'' అంది

నేను చిన్నగా నవ్వాను మరుక్షణం ప్రమీలలో

మామూలు చలాకీతనం వచ్చేసింది "హాపీ బర్త్ డే మై డియర్ కంట్రీగర్ల్" అంటూ నన్ను గిరగిరా తిప్పేసింది

"థ్యాంక్యూ! థ్యాంక్యూ! అబ్బ ప్రమీ ఎదలవే! కళ్ళు తిరుగుతున్నాయి" అని గోల పెట్టాను ప్రమీల వదిలేసింది నేను చప్పున సోఫాలో కూలబడ్డాను ప్రమీల నా ఎదురుగా క్రింద మోకాళ్ళమీద కూర్చుని నన్ను తదేకంగా చూస్తూ,

"వాట్ ఎ లవ్లీ శారీ సంధ్యా!" అంది

"ప్రమీ!" నేను వారిస్తున్నట్టుగా అన్నాను తర్వాత తెచ్చిపెట్టుకున్న కోపంతో అన్నాను "ఊ! ఈ చీర మీ అన్నయ్య కొన్నదనేగా అలా మెచ్చుకుంటున్నావు నేను ఏ చీర కట్టుకున్నా ఎప్పుడూ ఒకలాగే ఉంటాను"

ప్రమీల అంగీకరించనట్టు తల అడ్డంగా ఊపి ఈ అందానికి కారణం ఈ శారీ అసలు కానేకాదు. నిజానికి నీ మొహంలో వెల్లివిరుస్తున్న ఆనందం ముందు ఈ చీర వెలవెలబోతున్నట్టుంది అసలు కారణం నువ్వు జీవితాన్ని అర్థం చేసుకుని ఇప్పటికైనా అందరిలా పెళ్ళి చేసుకోబోతున్నందుకు ఈ ఆనందం, ఈ అందం నీ మనసులోనుండి వచ్చింది సంధ్యా!" అంది ప్రమీల ఎప్పుడూ ఇంతే అల్లరిగా ఉండే ప్రమీలలో ఎదుటివారిని చదివేయగల ప్రతిభ అపారంగా ఉంది

మా ప్రమీల కేకలకి కాబోలు రాధమ్మగారు వచ్చింది నేను చప్పున వంగి నమస్కరిస్తుంటే మధ్యలోనే లేవదీస్తూ,

"శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అని దీవించింది

ప్రమీల ఫక్కున నవ్వింది రాధమ్మగారు నా బుగ్గలు పుణికి "నువ్వు నిజంగా అదృష్టవంతురాలివే సంధ్యా! లేకపోతే మా కిరణ్ అసలు పెళ్ళే వద్దు అని భీష్మించుకు కూర్చున్నవాడు పెళ్ళి చేసుకోవటానికి ఒప్పుకున్నాడు ఎలాంటి అమ్మాయిలను చూపించినా 'ఛట్ నేను చూడను' అని మధ్యలోనే పేచీపెట్టేవాడు వాళ్ళ అమ్మ బలవంతం మీద వెళ్ళినా 'ఛట్ నాకా పిల్ల నచ్చలేదు' అని పణిగేవాడు నువ్వు నిజంగా బంగారుపూలతో పూజ చేసుకున్నావు సంధ్యా" అంది నేను సిగ్గుపడి ఊరకుండిపోయాను

ప్రమీల కళ్ళు మాటిమాటికి నన్ను గమనిస్తూ యు ఆర్ లక్కీ సంధ్యా' అని ప్రశంసిస్తున్నాయి

"సంధ్యా! అమ్మతో చెప్పావా నీ ప్రణయ వృత్తాంతం"

"ఊహూ! చెప్పలేదు"

"అయితే ఆ శుభలగ్నం ఎప్పుడో ఇంకా నిర్ణయం కాలేదూ"

"ఊహూ" అని "ముందు నీ సంగతి చెప్పవోయ్ ప్రమీలారాణీ" అన్నాను

ప్రమీల కళ్ళు మెరిశాయి "సారీ! సారీ! చెప్పనేలేదు కదూ బావ వచ్చేస్తున్నాడు అమెరికా నుంచి" అంది

నేను ప్రమీలను ఆటపట్టించి "ఏమిటే ఏప్రిల్ ఫస్ట్ కదాని నన్ను ఫూల్‌ని చేయటంలేదు కదా" అన్నాను సందేహంగా

"దిసీజ్ టూ మచ్ సంధ్యా" అంటూ ప్రమీల గదిలోకి పరిగెత్తి ఉత్తరం తెచ్చింది

"ఓ! సారీ డియర్ అయితే సన్నాయి మోగటం ఖాయం శుభలగ్నం ఎప్పుడుట" అన్నాను

ప్రమీల నన్ను వెక్కిరించి "కాస్త గుత్తాన్ని కట్టెయ్యవే సంధ్యారాణీ ఇంతవరకూ ఆ మహానుభావుడు దిగబడలేదు" అంది

రాధమ్మగారు వచ్చి "ప్రమీ! చెట్లకు పూలున్నట్టున్నాయి కొంచెం కోసుకురామ్మా" అంటూ చిన్న ప్లాస్టిక్ బుట్ట ఇచ్చింది "అర్జెంటు పనిలో ఉన్నాను సంధ్యా! పుట్టినరోజు నీకు ఏం పెట్టకుండా ఎలా?" అంటూ వెంటనే లోపలికి వెళ్ళిపోయింది

"అదుగో! అన్నయ్య వస్తున్నాడు" అంది ప్రమీల గట్టిగా

నేను చప్పున గుమ్మం దగ్గరికి వెళ్ళి చూశాను ఎవ్వరూ కనబడలేదు

"ఏప్రిల్ ఫూల్! సంధ్యారాణీ! ఏప్రిల్ ఫూల్" ప్రమీల పకపకా నవ్వుతూ చప్పట్లు కొట్టటంతో, నేను మొహం గంటుపెట్టుకుని 'నేను పుట్టింది మరి ఏప్రిల్ ఫస్ట్‌నే కదా ఫూల్‌ని చేశావ్ పుట్టినరోజు" అన్నాను

ప్రమీల ఇంకా ఫక్కున నవ్వుతూ "ఉడుక్కోకే సంధ్యా! ప్రతి సంవత్సరం నిన్ను ఫూల్‌ని చెయ్యటం అలవాటయింది మరి" అంది

ప్రమీల ఉత్తరం చదువుకుంటూ "ప్లీజ్ సంధ్యా! ఆ పూలేమిటో కాస్త కోసుకురామ్మా ఇంతలో బావగారి ఉత్తరం ఇంకోసారి చదువుకుంటాను" అని బ్రతిమాలింది

నేను బుట్ట తీసుకుని బయటకి వచ్చాను పెద్ద విశాలమైన ఖాళీ చోటులేదు కాస్త ఉన్నంతలోనే మంచి పూలమొక్కలు ఉన్నాయి నేను గోడచివరకంటా వెళ్ళి అక్కడున్న పూలు కోశాను వెనక్కి తిరిగి రాబోతుంటే పక్కనున్న సందు మొదట్లో విరగబూసిన నంది వర్ధనం చెట్టు కనిపించింది నేను వాటిని కోస్తూ ఉండగా స్కూటర్ శబ్దం అయింది చప్పున తిరిగిచూశాను కిరణ్ స్కూటర్ దిగి వెళ్ళబోతూ ఎందుకో పక్కకి చూసి ఆగిపోయాడు అతని కళ్ళు సంభ్రమంతో విచ్చుకున్నాయి నేను బొమ్మలా నిలబడిపోయాను

అతను అతి నెమ్మదిగా అడుగులు వేస్తూ వచ్చాడు

"సంధ్యా" అతని మాట కూడా అదోలా ఉంది

నేను రెప్పవేయటం మరిచిపోయినదానిలా నిలబడి చూస్తున్నాను ఇంత ఆనందానికి కారణమైన వ్యక్తి నా కిరణ్ అతను వేసుకున్న బట్టలు కూడా ఎప్పుడూ నా కంటికి బాగుంటాయి అవి ధనవంతులు వేసుకున్నట్టు సూటూ, బూటూ అంటూ టిప్ టాప్‌గా ఏమీ ఉండవు మామూలుగా తెల్లటి పాంటు ఎర్రటి షర్ట్ వేసుకున్నాడు వెడల్పాటి నల్లటి బెల్టు! ఇన్‌షర్టు అంతే ప్రత్యేకత ఏమీ ఉండదు కానీ ఆ మొహంలో ఉన్న ఠీవి, ప్రశాంతత అతనికి ఎనలేని అందాన్ని తెచ్చిపెడతాయి

అతను నా దగ్గరగా నిలబడ్డాడు అతను ముగ్ధుడైన వాడిలా చూస్తున్నాడు నన్ను నా కళ్ళు సిగ్గుతో వాలిపోయాయి ఉన్నట్టుండి కిరణ్ చేతులు నన్ను చుట్టేసినాయి 'ఏయ్ కిరణ్' అని వారించే లోపలే అతను నన్ను గిరగిరా తిప్పుతూ -

''హాపీ బర్త్‌డే సంధ్యా! ఏప్రిల్ ఫూల్ సంధ్యా'' అంటున్నాడు.

''మై గాడ్! కిరణ్ నాకు కళ్ళు తిరుగుతాయి. వదులు తిప్పద్దు'' అని గట్టిగా అరిచేశాను. అతను చప్పున ఆపేసి నన్ను దించాడు. నేను కళ్ళు తిరిగి నట్టయి అతని గుండెల కానుకుని అలాగే ఉండి పోయాను. నా చేతిలో పూలబుట్ట జారి క్రిందపడి ఒకటి రెండు పూలు నేలమీద పడ్డాయి. నా కేకలకి కాబోలు ప్రమీల పరిగెత్తుకొచ్చింది, 'ఏమిటేమిటి' అంటూ. నేను దూరం జరిగి ''ఏంలేదు'' అన్నాను ఖంగారుగా.

''ఓహో! ఇదంతా అన్నగారి ప్రతాపమా'' అంది నవ్వుతూ.

''ఏయ్ మొద్దూ. నువ్వెందుకిక్కడ వెళ్ళు'' అని కసిరాడు కిరణ్.

''ఓ సారీ! బ్రదర్'' ప్రమీల లోపలకి పరిగెత్తింది.

''ఛీ! ప్రమీ ఏమనుకుంటుంది! అలా గిర్రున తిప్పుతావేం. బరువుకదూ'' అన్నాను చిరు కోపంగా.

''ఆ! దానిమొహంలే! పావురాయి ఈకలా ఉన్నావు. బరువా!?'' కిరణ్ ఫక్కున నవ్వటంతో నాకు సిగ్గు ముంచుకు వచ్చింది. బుట్ట అందు కుంటూ పూలు కోయటానికి మళ్ళీ చెట్టువైపు వెళ్ళాను.

''షల్ ఐ హెల్ప్ యూ మేడమ్''

''నో! థ్యాంక్స్ సర్'' అన్నాను. నేను పూలు కోసి వెనక్కి తిరిగి అలాగే నిలబడిపోయాను. అతను నన్ను నిస్సంకోచంగా తృప్తిగా చూస్తున్నాడు.

అతను చేతులు కట్టుకుని కొద్దిగా ముందుకు వంగి —

''యు ఆర్ లుకింగ్ వెరీ బ్యూటిఫుల్ టుడే'' అన్నాడు. అతని కళ్ళు మహా సామ్రాజ్యాన్ని గెలుచు కున్నట్టుగా తళుకులీనుతున్నాయి.

అతనలా అనగానే ''థ్యాంక్యూ సర్'' తల వంచుతూ చిలిపిగా అన్నాను. లోపలికి వెడుతుంటే అతను నా భుజం చుట్టూ చెయ్యి వేస్తూ —


''నాకీ రోజు ఎంత ఆనందంగా ఉందో తెలుసా సంధ్యా. ఆ చీర నువ్వు కట్టుకోగానే ఎంత అందం వచ్చిందో తెలుసా. ఇందాక నిన్ను అలా చూడగానే ఎవరీ వనకిన్నెర అనుకున్నాను'' అన్నాడు.

నేను నాలుక బయటపెట్టి వెక్కిరించి లోపలికి పరిగెత్తాను. అతను ఫక్కున నవ్వుతూ నా వెనకే వచ్చాడు.

రాధమ్మగారు స్వీట్ పెట్టింది. మేము తింటూ ఉండగా —

''సంధ్యా! ఈరోజు నిన్ను చూస్తుంటే నాకు ఎంత గర్వంగా ఉందో తెలుసా. నీకు పెళ్ళి కూడా అవుతుందో లేదో అని ఎంత భయపడేదాన్నో! ఏ దేవుడో కరుణించి నీకు ఇప్పటికి మేలు చేశాడు'' అంది. ఆవిడ దృష్టిలో నేనూ, ప్రమీల సమానమే. ఆ ఆప్యాయతకి నా కళ్ళు చెమ్మగిల్లాయి.

''ఏ దేవుడో ఏమిటి మమ్మీ. బ్రహ్మచారి ఆంజనేయస్వామే ఈ మహాతల్లిని కరుణించి ఉంటాడు. జై ఆంజనేయ'' అంది ప్రమీల రెండు



జీవితవనంలో కొత్తగాలి

చేతులూ జోడిస్తూ. కిరణ్ నవ్వుతూ చూశాడు నా వైపు.

"మా కిరణ్‌లాంటి కుర్రాడు దొరికాడంటే అదృష్టమే మరి" అంది రాధమ్మగారు కిరణ్‌ని మురిపెంగా చూస్తూ. కిరణ్ కళ్ళెగరేశాడు నన్ను చూసి.

ప్రమీల ఫక్కుమని "నోట్లో నాలుకలేని మా సంధ్య దొరికిందంటే నీ కొడుకే అదృష్టవంతుడు. ఆవిడ కాబట్టి మేకలా మేమే అంటూ అన్నింటికీ తలూపుతుంది" అంది.

అందరూ నవ్వుకున్నాము. కిరణ్ లేచి గదిలోకి వెళ్ళిపోయాడు, నన్ను రమ్మని సైగచేసి. నేను రానన్నాను. ప్రమీల కనిపెట్టి "కాఫీ పట్టికెళ్ళి అన్నయ్యకి ఇచ్చిరా" అంటూ రెండు కప్పులు ట్రేలో పెట్టి, స్వీట్ ఒకటి విడిగాపెట్టి "మా అన్నయ్య తినిపిస్తాడు వెళ్ళు" అంది.

నేను ప్రమీల గదిలోకి వెళ్ళేసరికి కిరణ్ టేబుల్ ముందు కూర్చుని ఏదో ప్యాకెట్ విప్పుతున్నాడు. నేను ట్రే అక్కడున్న స్టూల్‌మీదపెట్టి "కాఫీ సర్" అని పిలిచాను. నేను మంచంమీద కూర్చున్నాను. అతను లేచివచ్చి నా ప్రక్కనే కూర్చుని —

"మా చెల్లి ఎట్లాయినా తెలివిగలది, నీది మట్టిబుర్రగానీ" అంటూ స్వీట్‌తీసి నా నోట్లో పెట్టాడు. నేను వద్దన్నట్టు చూశాను. తిను అంటూ నా నోట్లోకి నెట్టబోయాడు. నేను అతని వేలిని చిన్నగా కొరికాను.

"బాబోయ్" అతను చప్పున వేలులాక్కున్నాడు.

స్వీట్ ఇంకా నా పళ్ళ మధ్యనే ఉంది. అతను సగం స్వీట్ తుంచి తన నోట్లో వేసుకుని నా భుజం చుట్టి దగ్గరికి లాక్కున్నాడు. అతని పెదవులు నా నుదుటిమీద తాకాయి. నేను సిగ్గుపడి "ఏయ్ దొంగా" అన్నాను.

"దొంగను కాదు! దొరనే" అన్నాడు కొంటెగా.

ఇద్దరం కాఫీ తాగాము. "సంధ్యా నీకు ఓ మాంచి ప్రెజెంటేషన్ తెచ్చాను. అదేమిటో చెప్పకో చూద్దాం" అన్నాడు.

"ప్రజెంటేషనా! ముందే ఇచ్చేశావుగా" అన్నాను.

"ఊహూ! అది కాదు. నీకు ఎప్పుడు నన్ను గుర్తు ఉండేట్టు చేస్తుంది.

"ఊ! చీర"

"చీర ఎల్లకాలం ఉంటుందేమిటి"

"ఊఁ! పుస్తకాలు"

"ఛస్! కాదు"

"అంతా ఒట్టిదే నన్ను ఏప్రిల్‌ఫూల్‌ని చేస్తున్నావు" గోముగా అన్నాను.

"కాదు! నీకు ఎంతో ఇష్టమైనది"

"ఆ... బిస్కెట్లు! నాకు బిస్కెట్లంటే చాలా ఇష్టం" వెంటనే అన్నాను.

అతను ఉస్సురన్నట్టుచూసి "ఏమో అనుకున్నాను. మీ విమల చెప్పినట్టు నువ్వు నూటికి నూరుపాళ్ళు అడివి మనిషివే" అన్నాడు. అతని ముఖం ఆశాభంగం చెందినట్టుగా ఉంది.

నేను సమర్థించుకుంటున్నట్టుగా అన్నాను "మరి పుట్టిన పాపకి బిస్కెట్లు ప్రెజెంటేషనేగా" అన్నాను. అతను ఫక్కున నవ్వాడు.

"ఊ! బొమ్మ తెచ్చావు" ఉత్సాహంగా అన్నాను.

"ఆ... కరెక్ట్! ఏం బొమ్మ చెప్పకో చూద్దాం" అన్నాడు మళ్ళీ

"రబ్బరు బొమ్మ" నేను తక్కున అన్నాను.

"నా తలకాయ బొమ్మ" అని "గట్టిగా కళ్ళు మూసుకో" అన్నాడు. నేను గట్టిగా కళ్ళు మూసుకుని మధ్యలో దొంగచూపులు చూడబోయి అతను ఆయ్ అని కసరటంతో మళ్ళీ మూసుకున్నాను.

"చెయ్యి చాచు"

నేను అతని ఆజ్ఞకు బద్ధురాలిలా "భవతీ భిక్షాందేహి" అని కూడా అన్నాను చేతులుచాచి. నాచేతికి ఏదో గరగరా తగలటంతో కళ్ళు విప్పాను.

"విప్పిచూడు" అన్నాడు కిరణ్.

నేను విప్పాను. సంభ్రమంగా చూశాను అతనివైపు. అది కిరణ్ వేసిన ఆర్ట్. అతను ఆ చిత్రాన్నితీసి 'ఎలాఉంది' అన్నాడు.

నేను దానివైపు చూశాను. పూలతోటలాఉంది. రంగురంగుల పూలు, పచ్చని ఆకులు, ఎత్తైనచెట్లు ఎగురుతున్న పిట్టలు, పూవులమీద మకరందాన్ని గ్రోలుతున్నట్టు సీతాకోకచిలుకలు, తుమ్మెదలు, పక్కగా చిన్న ఇల్లులాటిది ఉంది. ఆతోటలో ఇద్దరు, భార్యాభర్తలు, ముందు ఇద్దరు చిన్నపిల్లలు, ఒక బాబు, ఒకపాప ఆడుతున్నారు. ఆ ఇద్దరూ నవ్వుతూ కబుర్లు చెబుతున్నట్టుగా వేసి ఉన్నాయి. నేను ముగ్ధురాలిలా ఆ ఆర్ట్‌ని చూస్తున్నాను. నా కళ్ళు ఒకచోట ఆగిపోయినాయి.

ఆ చిత్రంపేరు 'జీవితవనం'. పక్కన కాంతి కిరణ్ అని వ్రాసి ఉంది. నేను ముగ్ధురాలిలా అతనివైపు చూశాను. అతను నన్నుచూస్తూ "సంధ్యా ఈ చిత్రాన్ని గీయటానికి ఎంత కష్టపడ్డానో తెలుసా? మన జీవితంకూడా ఇలాగే ఉండాలి" అన్నాడు.

"కిరణ్" నేను సంభ్రమంగా అన్నాను.

అతను నా తలని తన భుజానికి అన్చుకుంటూ అన్నాడు —

"సంధ్యా! ప్రతిమనిషి జీవితం ఒక వనంలాటిది. ఆ జీవితవనంలో స్త్రీ పురుషులు ఒకరికి ఒకరు తోడుగా సంసారాన్ని సాగిస్తూ హాయిగా గడపాలి. ఆ అన్యోన్యతకి ప్రతిఫలం ఈ పిల్లలు. మన జీవిత వనంలో సంధ్యా! మనంకూడా ఈ భార్యాభర్తల్లాగే గడపాలి. చల్లగా ప్రశాంతంగా తాజాగా వీచే ఆప్యాయత, అనురాగం అనే గాలిని ఆఘ్రాణిస్తూ, సుఖసంతోషాలు అనే పువ్వులమధ్య మన ప్రేమరథం సాగిపోవాలి సంధ్యా. అందులో కొట్లాటలకి, బాధలకి తావుండ కూడదు. ఆ సీతాకోకచిలుకల్లాగే మనం హాయిగా ఆనందంగా ఉండాలి" అతను వేలితో ఆచిత్రంలో ఒక్కోదాన్ని చూపిస్తూ మృదువుగా చెప్తుంటే నేను మంత్రంవేసిన దానిలా ఇంపుగాఉన్న ఆ మాటలని వింటున్నాను.

"కిరణ్" నేను సంభ్రమంగా అన్నాను.

ఇంతలో ప్రమీల వచ్చింది. "వాట్ ఎ వండర్‌ఫుల్ ఆర్ట్. అంటే సంధ్యా! నువ్వు గడపబోయే వైవాహిక జీవితం ఎలా ఉంటుందో అన్నయ్య నీకు తన ఊహాశక్తితో ఆ చిత్రంవేసి ఇచ్చాడు యాప్ ఐ కరెక్ట్" అంది.

కిరణ్ నవ్వుతూ అవునన్నట్టు తలూపాడు. నేను ముందే చెప్పాను, ఎదుటి మనిషిని చదివేయగల ప్రతిభ మా ప్రమీలలో ఉందని.

రాధమ్మగారు ఎంతచెప్పినా కిరణ్ భోజనానికి ఒప్పుకోలేదు. "పోనీ ఏదో కొత్తబిచ్చగాడు కదూ. సరదా పడుతున్నాడు. ఏ హోటల్లోనో తింటారులే" అంటూ ప్రమీల ఎగతాళిగా నన్ను ఆట పట్టించింది.

ఇద్దరం హోటల్లో భోజనం చేశాము. ప్రేమనగర్ సినిమా చూశాము. కిరణ్ నన్ను ఇంటి దగ్గర దింపేసి వెళ్ళిపోయాడు.

(ఇంకా వుంది)

నవంబరు 22 న మదరాసులోని తెలుగు పఠన మందిరం (విల్లివాకం) వారు తమ 19 వ వార్షికోత్సవ వేడుకలని డా. ముద్దు కృష్ణారెడ్డి ఆధ్యక్షతన జరుపుకున్నారు. ముఖ్య అతిథి మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కృష్ణస్వామిరెడ్డి, ప్రొఫెసర్ పి. గంగాధరరావు, సినీ నటుడు రంగనాథ్ ఉపన్యసించారు. పోటీలలో గెలిచిన బాలబాలికలకి సినీ నటి కవిత బహుమతి ప్రదానం చేశారు.



(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]